WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 16, 2025 | సంపుటి - 21 | సంచిక 151 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## జయలలిత ఆస్తుల విలువ 4వేల కోట్లకు పైనే

**కళ్లుచెదిరేలా ఆభరణాలు, చెప్పులు, చీరలు**



**బెంగళూరు, (నినాదం):** దివంగత తమిళనాడు సిఎం జయలలిత ఆస్తులు చూస్తే కళ్లు చెదిరి పోవాల్సిందే. బంగారం, వజ్ర వైఢూర్యాలు మొదలు కాళ్లకు వేసుకునే చెప్పుల వరకు అన్నీ ప్రత్యేకమే. ఇప్పుడు ఆ ఆస్తులను జప్తు చేసుకున్న సమయంలో

## రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉంది

- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు
- భారాస కంటే ఎక్కువ వ్యతిరేకత కాంగ్రెస్‌పైనే ఉంది
- రహదారుల అభివృద్ధికి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**నల్లగొండ, (నినాదం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

తరువాయి 2లో..

## ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నాం



### దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

- ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ... కేబినేట్‌పై చర్చించలేదని వెల్లడి
- మోదీని వ్యక్తిగతంగా అనలేదు.. పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పా
- నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు....

తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంట సేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం.

**హైదరాబాద్, (నినాదం):** ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను.

వివరాలు 2లో..





రామగుండం ఎన్టీపీసీలోని ఓ పరీక్షాకేంద్రం వద్ద సంగారెడ్డి విద్యార్థులు

## లేని స్కూల్ పేరుతో పరీక్షలు ప్రేక్షకులుగా... అధికారులు

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- రాజ్యం మారినా రావూస్ దే హవా
- హైకోర్టును సైతం తప్పుదోవ పట్టించిన వైనం

**గోదావరిఖని ఫిబ్రవరి 15(నినాదం):** విద్యార్థుల భవిష్యత్తు వినాశనమే లక్ష్యంగా రావూస్ విద్యాసంస్థ మొదలెట్టిన విధ్వంసం ఆపటంలేదు.మూసివేసిన పాఠశాల పేరుతో విద్యాసంస్థన నడుపుతూ, స్థానికేతర జిల్లాలకు చెందిన విద్యార్థులతో పది పరీక్షలు రాయిస్తోంది.ఈ విషయంలో గతేడాదే అనేక గొడవలు జరుగగా,రావూస్ యాజమాన్యం ఈసారీ అదేతంతుకు పాల్పడుతోంది.సంగారెడ్డి మొదలగు జిల్లాలనుండి విద్యార్థుల్ని రామగుండంకు తరలించి నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు రాయిస్తోంది. గత సారి వాళ్ల ప్రభుత్వం కనుక కొమ్ముకాసిందనుకుంటే ప్రస్తుత ప్రజాప్రభుత్వంలో రావూస్ హవానే నడుస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సదరు పాఠశాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### అవినీతి అధికారులే ప్రోత్సహిస్తున్నరు

**- శ్రీ అక్షర విద్యాలయ ఛైర్మన్ కోట కుమార్**

ఈ విషయంగా శనివారం జరిగిన ఘటననేపథ్యంలో శ్రీ అక్షరవిద్యాలయ అసలు బాధ్యులు కోటకుమార్ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసారు. గోదావరిఖనిలోగల సప్తగిరి కాలనీలో గతంలో శ్రీ అక్షర విద్యాలయం పేరుతో

## ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

- రేవంత్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు
- రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ని పరామర్శించిన కవిత



**ఖమ్మం, (నినాదం):** సీఎం రేవంత్ పాలనలో ఓ ఒక్క వర్గం సంతో షంగా లేదని, పాలనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని

## ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

- సమిష్టి కృషితోనే అరికట్టగలం
- సిసి కెమెరాలు తప్పనిసరి
- హోంమంత్రి అనిత



సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు.

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

- రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రాక
- కుంభమేళాను మరి కొన్నిరోజులు పొడిగించాలన్న అఖిలేశ్



## సివిల్ సప్లై కుంభకోణం అధికారులే కీలకం



- పాత బాకే రూ. 16 కోట్లు
- అయినా మళ్లీ ప్యాడీ కేటాయింపు
- మిల్లర్ తో అధికారుల దోస్తీ
- జెసిలు, డిఎస్‌ఓలు, డిఎమ్‌లు డిటిల ప్రమేయం?
- నినాదం చేతిలో కీలక ఆధారాలు

**స్టేట్ బ్యూరో, ఫిబ్రవరి 15(నినాదం):** ప్రభుత్వ ఖజానా దోపిడికి అధికారులే సలహాలిస్తారా? ఉద్యోగాన్ని సైతం ఫణంగా పెట్టగలరా? పైసలకోసం ఎంతకైనా తెగిస్తారా అంటే రాష్ట్రంలోని ఓ ప్రాంతం అవుననే సమాధానమిస్తోంది. అక్షరాల రూ 16 కోట్ల సర్కారు సొమ్ము కాజేతకు స్వయంగా అధికారులే అక్రమార్కునితో చేతులు కలిపారు. కొల్లగొట్టిన సొమ్ము ఎలా ఎగ్గొట్టాలో వారే దొంగకు సలహాలిస్తున్న తీరు తెలిస్తే ఎవ్వరైనా విస్తుపోవాల్సిందే. ఓ రైస్ మిల్లర్ తో సంబంధిత శాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధి కారులు కుమ్మక్కై సాగించిన తంతు అంతా ఇంతా కాదు. ఉమ్మడి కరీంనగర్ లోని ఓ జిల్లాలో సివిల్ సప్లై శాఖలో జరిగిన ఈ కుంభకోణంపై నినాదం లోతుగా పరిశోధన జరిపింది. ఈ క్రమంలో అనేక ఆధారాలు సేరించింది. ఈ మిల్లులు ఏ జిల్లాకు చెందినవి, వీటిల్లో జరిగిన కుంభకోణమేంటి ?ఎవరెవరు సహకరించారు, కోట్ల ప్రభుత్వ సొమ్ము కాజేసేందుకు వీరంతాకలిసి సిద్ధంచేసిన ప్రణాళికేంటి అనే

పూర్తి వివరాలు నినాదం తరువాతి సంచికలో.....



## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**




ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

## కేజ్రీవాల్‌కు శీష్‌మహల్ ఉచ్చు

### విచారణకు సీవీసీ ఆదేశం

- పునరుద్ధరణలో నిధుల దుర్వినియోగం
- ఆప్ అవినీతి విచారణకు ఆదేశాలు

వివరాలు 4లో..



## తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

- గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- నెల్లురు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు




రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠి నంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందు కూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివరాలు 5లో..

**నెల్లూరు, (నినాదం):**



## డీఎస్సీ అభ్యర్థులకు... ఉద్యోగాలు

### రెండు దశాబ్దాల నిరీక్షణకు తెర

**1,382 మంది ఉద్యోగాలకు జీఓ జారీ**

ఫలించిన న్యాయ పోరాటం - టీచర్ల నియామకాలపై హర్షం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఎట్టకేలకు 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఊరట లభించింది. సుదీర్ఘకాలం తర్వాత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర జాప్యం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అభ్యర్థులు చేసిన న్యాయ పోరాటం ఫలించింది. హైకోర్టు తీర్పుతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. దీంతో అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఆ ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ మొదలు పెట్టింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్లో ఆనందం వెల్లివిరిసింది.

తరువాయి 2లో

## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

- బూమ్మీదకు వచ్చిన తరవాత ఆనేక ఆరోగ్య సమస్యలు
- వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్



అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి ఉంటుంది. వారి దేహం సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది.

## ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం

పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కులగణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కులగణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

**ప్రయాగ్‌రాజ్, (నినాదం):** మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్ల మందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడిరచింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

## ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

ఎమ్మెల్యే కవిత విమర్శించారు. ఖమ్మంలో కవిత శనివారం పర్యటించారు. ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారని కవిత మండిపడ్డారు. రేవంత్‌వి అన్నీ దొంగ మాటలే..బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా , పించన్, ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు. రేవంత్‌వి అన్నీ దొంగ మాటలేనని విమర్శించారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో దొంగహామీలే తప్ప చేసింది ఏం లేదని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ప్రశ్నిస్తామని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే అని హెచ్చరించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా కల్పించారు. కేసులకు భయపడొద్దు, ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కాగా అంతకుముందు ఖమ్మం వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు చౌటుప్పల్‌లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంత త్రిబుల్ ఆర్ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కవిత అన్నారు. త్రిపుల్ ఆర్ రైతులకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటానని చెప్పి.. అధికారంలోకి రాగానే రేవంత్ మాట మరిచారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా త్రిపుల్ ఆర్ రైతుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి త్రిపుల్ ఆర్ బాధితుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉంది

తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.



## లేని స్కూల్ పేరుతో పరీక్షలు
## ప్రేక్షకులుగా అధికారులు

అన్ని రకాలు ప్రభుత్వ నిబంధనలు, సిబిఎస్ ఇ అనుమతులతో తాను పాఠశాలను కోనసాగించినట్లు తెలిపారు. కాగా తన వ్యాపార రిత్యా స్కూల్ బిల్డింగ్ ను రావూస్ విద్యాసంస్థకు అప్పగించానన్నారు. తరవాత కొద్ది రోజులకే రావూస్ యాజమాన్యం పద్ధతులు, విద్యార్థులు వారి తల్లి తండ్రులను మోసం చేస్తూ బెదిరింపులకు పాలడుతున్నది తెలిసిందన్నారు. తనకు రావాల్సిన లక్షల రూపాయల బిల్డింగ్ కిరాయి సైతం ఎగవేసినట్లు తెలిపారు. దీనిపై నిలదిస్తే తనపైనాతన కుటుంబం పైనే కేసులు నమోదు చేయించారని కుమార్ ఆవేదన వ్యక్తంచేసారు. అటుపై తనదైన సిబిఎస్ సి అనుమతులతోనే రావూస్ యాజమాన్యం తమకే అనుమతులు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ విద్యార్థుల తల్లి తండ్రులను మోసం చేస్తూ వారి దగ్గరి నుండి అందినకాడికి దోచుకుంటున్నారన్నారు.

**కలెక్టర్ కు విన్నపం....**

కాగా ఫిబ్రవరి 15 నుండి సిబిఎస్ సి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నధరిమిలా, రావూస్ యాజమాన్యం సుమారు 97 మంది విద్యార్థులను తన ప్రమేయం లేకుండానే తన స్కూల్ పేరుతో హాల్ టికెట్లు పొందినట్లు చెప్పారు. తద్వారా స్థానికంగా వచ్చిన పరీక్షా కేంద్రంలో సంగారెడ్డి మొదలగు ప్రాంతాల నుండి విద్యార్థులతో పరీక్షలు ఎలా రాయిస్తారని ప్రశ్నించారు?దీనికి కొంతమంది అవినీతి విద్యాధికారులే కారణమని కుమార్ ఆరోపించారు. రావూస్ పాఠశాలపై హైకోర్టును ఆశ్రయించామన్నారు. అయితే సదరు కోర్టును సైతం రావూస్ బాధ్యులు తప్పుదోవపట్టించినట్లు కుమార్ తెలిపారు. ఇప్పటికైనా రావూస్ బాధ్యులపై పిడి యాక్టు తరహా క్రిమినల్ కేసులు నమోదుచేయాలని కుమార్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**హైదరాబాద్, (నినాదం):**




ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

## కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

- బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా
- గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



ఖమ్మం: రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మిడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో త్తటెడు మట్టి పోయ లేదన్నారు.రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడిరచారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్‌ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

## రాష్ట్రంలో ఊపందుకున్న మద్యం అమ్మకాలు : డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి

హైదరాబాద్: రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజు రోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు

2008లో అప్పటి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించగా 1,382మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే అప్పుడు ఉద్యోగాల నియామకంలో ప్రభుత్వం జాప్యం చేసింది. అటు తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం మొదలు కావడంతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది. కానీ అటు తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోగా సెలెక్టైన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల ప్రక్రియను చేపట్టలేదు.

**కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు...**

ఏండ్లు గడుస్తున్నా తమకు ఉద్యోగాల నియామకం చేపట్టడం లేదంటూ అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేధప్యంలో వెంటనే నియామక పత్రాలు అందజేయాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ క్రమంలో విద్యాశాఖ కసరత్తు వేగవంతం చేసింది. 2008-డీఎస్సీ అభ్యర్థులను టీచర్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో రిక్రూట్ చేస్తున్నారు. వీరిని సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) కేడర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమిస్తున్నారు. వీరికి ఎస్జీటీ బేసిక్‌పేను వేతనంగా ఇవ్వనున్నారు.

**జిల్లాల ప్రాతిపదికన పోస్టింగ్‌లు...**

2008లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేసిన సమయంలో రాష్ట్రంలో ఉమ్మడి 10 జిల్లాలు మాత్రమే ఉండేవి. తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 33 జిల్లాలను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అయితే ఉద్యోగాల నియామకాల్లో పాత ఉమ్మడి జిల్లాలనే పరిగణలోకి తీసుకుని 33 జిల్లాల వారిగా టీచర్ల నియామకాలు పూర్తిచేస్తున్నారు. ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాకు జాబితాలను ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, డీఈవోలు నియామక పత్రాలు అందజేసి, అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇస్తున్నారు.

**అభ్యర్థుల్లో ఆనందం...**

రెండు దశాబ్దాల తర్వాత తమ పోరాటం ఫలించి ఉద్యోగాలు వచ్చాయనే ఆనందం అభ్యర్థుల్లో వెల్లి విరిసింది. 2008లో డీఎస్సీలో పాల్గొన్న అభ్యర్థులు మొన్నటి వరకు నిరాశలోనే ఉన్నారు. అయితే కోర్టు తీర్పుతో ప్రభుత్వంలో కదలిక రావడం, ఉద్యోగాల నియామకపు ప్రక్రియను మొదలు పెట్టడంతో అభ్యర్థుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలకు సంబంధించిన జీఓ జారీ చేయడంతో పాటు ఆయా జిల్లాల వారిగా పోస్టింగ్‌లు ఇస్తున్నారు.

### ఏండ్ల తరబడి ఎదురు చూసినం...

భూక్య జిముడ్ నాయక్, హుస్నాబాద్



సిద్దిపేట జిల్లా2008లో డీఎస్సీకి హాజరై ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఎదురుచూస్తూనే ఉన్నాం. న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తే కోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వం నియామకాల ప్రక్రియను మొదలుపెడుతామని చెప్పడం పరిపాటిగానే మారింది. అయితే తాజాగా ప్రభుత్వం ఉద్యోగ నియామకాల కోసం జీఓ విడుదల చేసి ఆ ప్రక్రియను ప్రారంభించింది. ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం పూర్తి చేసింది. దీంతో ఆనందంగా ఉంది.

### చాలా ఆనందంగా ఉంది....

జాటోత్ జయపాల్ నాయక్, పెగడపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాఇన్నేండ్ల తర్వాత ప్రభుత్వం ఉద్యోగాల కల్పన చేపట్టడం చాలా సంతోషంగా ఉంది. 2008 నుంచి ఇప్పటి వరకు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నం, ఎప్పుడు ప్రభుత్వం జీఓ జారీ చేస్తుందా అని ఏండ్లుగా చూస్తున్నం. ఇన్నాళ్ల తర్వాత ప్రభుత్వం జీఓ విడుదల చేయడం మా కుటుంబాల్లో ఆనందం కల్గించింది.

## పది పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత

- పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు
- 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్



**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకి పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్-1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడిరచింది.

## ఆశావర్కర్లను తొలగించబోం

### ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు
### మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు

**విశాఖపట్నం:** ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. (అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు.

# బంజరులకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్

**• సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం, ఫిబ్రవరి 15( నినాదం న్యూస్):** బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ సంఘ సంస్కర్త మార్గదర్శిగా నిలిచారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాధ పాలెం మండలం కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచారు.జగధాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడు అయ్యారు. సంత్ సేవాలాల్ ఆశయాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అమలు చేస్తాం రఘునాథపాలెం మండలం గిరిజనులు ఉద్యాన పంటల సాగుకు చిరునామా గా మారాలిని అన్నారు.



తొలత గిరిజన సాంప్రదాయం ల తో మంత్రి తుమ్మలు ను తీసుకొని పూజలు నిర్వహించి, గిరిజన మహిళతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, సాదు రమేష్ రెడ్డి, కనపర్తి మురళి, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎండుతున్న ఎవుసం..


- సాగునీరు లేక దెబ్బతింటున్న వరి...
- భారీగా పడిపోతున్న భూగర్భజలాలు
- పెరిగిన ఉష్ణోగ్రతలు, నెర్రలు బారుతున్న పొలాలు
- చేసేది లేక గేదెలను మోపుతున్న రైతులు

**కోదాడ, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** భూగర్భజలాలు అడుగంటుతున్నాయి.. ఫలితంగా పంటలు ఎండుతున్నాయి.. దీనికితోడు ఉష్ణోగ్రతలు పెరగడంతో నీళ్లు లేక వరి పంట మడులు నెర్రెలు బారుతు న్నాయి. వరి పొలం ఎండుతుండటంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. తాగు, సాగు నీటి అవసరాలు పెరగడం తో రానున్న కాలంలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు కని పిస్తున్నాయి. వేసవి ప్రారంభం కావడం, పంట సాగుకు తోడు ఇతర అవసరాల కు మరో రెండు నెలలకు పైగానే నీటి అవసరం పడనుంది. ఈ సమయంలో జిల్లాలో భూగర్భ జలాలు మరింత పాతాళానికి చేరనున్నాయి. అయితే నెలనెలా భూగర్భ జలాలు తగ్గిపోతుండటంతో ప్రమాదకర సంకేతాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగాసమృద్ధిగా వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగాయి. దీనికితోడు తెలంగాణ సర్కారు ఉచిత విద్యుత్తు నిరంతరం సరఫరా చేయడంతో కొత్తగా బోరుబావులను సైతం రైతులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో గతంతో పోల్చితే సాగు విస్తీర్ణం సైతం పెరిగింది. దీనికితోడు ఇప్పటికే ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. ఫిబ్రవరి నాటికి ఈ పరిస్థితి ఉంటే.. మార్చి చివరి నాటికి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉండొచ్చని రైతులు, అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వరి రైతాంగం పంటలను కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఇదిలావుంటే.. సూర్యా పేట జిల్లాలో ఎస్ఆర్ఎస్పీ నీటిని సాగు కోసం విడుదల చేయాలని అన్నదాతలు డిమాండ్ చే స్తున్నారు. ఇటీవల కుడకుడ గ్రామానికి చెందిన ఓ రైతు నీటిని విడుదల చేయాలంటూ ఏకంగా పురుగుల మందు డబ్బా పట్టుకుని నిరసన వ్యక్తం చేయడం స్థానికంగా కలకలం రేపింది.

**పంటలను కాపాడాలని రైతుల ఆందోళన...**



ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని సూర్యాపేట జిల్లాలోని పెన్ పహాడ్ మండల రైతులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఎస్ ఆర్ ఎస్ పి కాలువల నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ గోదావరి నీటిని మండలంలోని చివరి భూముల వరకు సాగుచేసిన వరి పంటలు ఎండిపోకుండా నీటిని అందించి, రైతులను ఆదుకోవాలని మండల పరిధిలోని చిన్న గారెకుంటా తండా, పెద్దగారకుంట, చిన్న సీతారాం తండా, పెద్ద సీతారాం తండా గ్రామాలకు చెందిన రైతులు తమ పొలాల వద్ద ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు.వానకాలం వరి సాగు చేసినప్పుడు నీటిని అందించిన ప్రభుత్వం వేసవికాలం కూడా నీటిని అందిస్తుందని,గత ప్రభుత్వాలు అందించాయాని వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. దీంతో వానకాలం పండించిన పంటల్లో వచ్చిన డబ్బుల ద్వారా యాసంగి పంటల కోసం బోర్లు, బావులు తవ్వించి అప్పుల పాలై ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రభుత్వం మరొక మూడు రోజుల్లో ఎండిన పంటలకు నీటిని అందించకపోతే తమకు మూకుమ్మడిగా చావే చరణీయమని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా అధికారులకు రాజకీయ నాయకులకు



విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో..ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దామోదర్ రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమస్యని పట్టించుకొని సాగునీరు అందించాలన్నారు. సాగర్ ఎడమ కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి 9 తండాల గిరిజన రైతులకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు.

**పంట పొలాలలో గేదెలను మేపుతున్న రైతు...?**

కోదాడ నియోజకవర్గంలోని మునగాల, మోతె, నడిగూడెం, మండలాల్లో కూడా ఇదే పరిస్థితి దాపురించింది. మునగాల మండలం నేల మర్రి గ్రామం. ఎస్సారెస్పీ నీరు రాకపోవడంతో పొలం ఎండిపోతున్న క్రమంలో గేదెలను మేపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని సదరు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. ఇలాంటి పరిస్థితి చాలా ప్రాంతాల్లో ఉంది.. ఇప్పటి కైనా జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి ప్రణాళికలు రూపొందించి నీరు ఇవ్వాలని కోరుతున్నారు...

**సుమారు 50 వేల ఎకరాలకు..**

ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల్లో సుమారు 50. వేల ఎకరాలు ఎండిపోయే ప్రమాదంలో ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరిగి వరికి అధిక సంఖ్యలో నీరు అవసరం పడుతుంది. ఇప్పటికే సరిపడా రావట్లేదు.చాలా మంది రైతులు ఎస్సారెస్పీ నీరు వస్తుం దనే ఆశతో బోర్లు, బావుల కింద సాగు చేశారు. కానీ రాకపోవడంతో ఏం చేయాలో తెలియని దుస్థితి నెలకొంది. ఒక్కో ఎకరానికి ఇప్పటికే సుమారు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు.

**అడుగంటుతున్న భూగర్భజలాలు...**

సూర్యాపేట జిల్లాలోనూ నీటి మట్టాలు తగ్గిపో తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో సరాసరి 5.38 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. అయితే గతేడాది ఇదే సమయానికి జిల్లాలో సరాసరి నీటిమట్టం 2.92 మీటర్ల లోతులో ఉండగా.. ఈ సారి వేగంగా నీరు అడుగంటింది. జిల్లాలో అత్యధికంగా వరిసాగు చేస్తుండటంతో నీటి వినియోగం భారీగా పెరిగి భూగర్భజలాలు అడుగంటుతుండటంతో చాలావరకు బోర్లు, బావుల్లో నీళ్లు సగానికిపైగా తగ్గాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా తిరుమలగిరి, చింతలపాలెం మండలాల్లో అత్యంత లోతులో 16.71 మీటర్లు, 13.08 మీటర్ల లోతులోకి జలాలు పడిపోయా యి. ఈ మండలాల్లో గతేడాది నవంబర్ లోనూ భూగర్భ జలాలు సమృద్ధిగానే ఉన్నాయి. కొంత ఆలస్యంగానైనా మంచి వర్షాలు పడ్డాయి. వాగులు, వంకలు పొంగి రికార్డు స్థాయిలో వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో తిరుమల గిరిలో నవంబర్ లో 2.19 మీటర్లు, చింతల పాలెంలో 3.20 మీటర్ల లోతులోనే ఉన్నాయి. కానీ రెండు నెలల్లోనే ఒక్కసారిగా అడుగంటిపోవడం గమనార్హం.



# అంబేద్కర్‌ను మరిచిన గిరిజనులు

**కొడంగల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే శ్రీసంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న గిరిజన లంబాడ సోదరులు భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ ను మరిచిపోయారనీ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు యు.రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ కె.దస్తప్ప లు అసహనం వ్యక్తం చేశారు. సంత్ సేవాలాల్ ఉత్సవాలు జరుపుకున్న స్థలానికి పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుండి అధిక సంఖ్యలో వెళ్ళిన గిరిజనులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకపోవడం బాధాకరం అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ సామాజిక హక్కులు పొందుతున్న గిరిజనులు అంబేద్కర్ విగ్రహం ముందు నుంచే వెళ్ళారు కానీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయకపోవడం శోచనీయమని అన్నారు. అంబేద్కర్ శ్రమ, కృషి వల్లనే ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచితమైన స్థానం, గౌరవం లభిస్తుందనే విషయాన్ని మరిచిపోరాదనీ గుర్తు చేశారు.


# కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించాలి

**• నూతన ఆదాబ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** కస్టమర్లకు నాణ్యతైన ఆహారాన్ని అందించాలని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నరు.శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిర్వాకులు ఎండీ అజర్, ఎండీ ముస్తఫాలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆదాబ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా కలిసి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగలన్నారు. కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్



ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ మల్గారి మల్లారెడ్డి, ఉన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ




**చేవెళ్ల, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హస్తేపూర్ గ్రామ యువ నాయకులు కిష్టాపురం హరీష్ తన సొంత డబ్బులతో శనివారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ప్రజాసేవే పరమావధిగా హరీష్ తన గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. తాను బాల్యంలో చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో పదో తరగతిలో క్లాస్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.5వేలు, సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.2,500, థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.1000 నగదు బహుమతి అందిస్తానని ప్రకటించారు. క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు జాన్సన్, జనార్దన్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన ((స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీతలను/సహ-ఋణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని ఋణగ్రహీతలను/సహ-ఋణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు/ హామీదారులు/ పేరు & ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. గంగా భవానీ ఫిష్ మర్చెంట్, 2. పూస కరుణాకర్, 3. పూస ఆంజనేయులు, 4. పూస మానస<br>ఋణఖాతా నెం.లు : CFSLHYDLOAN000005002254<br>స్వాధీనతా రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 14.02.2025 | డిమాండ్ నోటీసు తేది.16.10.2024, తేది.16.10.2024 నాటికి రూ.7,83,565.13/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల అరవై ఐదు మరియు పైసలు పదమూడు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |

తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ : యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ గ్రామం & గ్రామ పంచాయతి వద్ద అస్సెస్‌మెంట్ నెం.492లో 88.0 చ.గ.ల విస్తీర్ణం లేదా తత్సమానమైన 73.568 చ.మీ.ల విస్తీర్ణంలో 200 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ కలిగి టాయిలెట్‌తో పాటు ఖాళీ ప్రదేశం మరియు రెండు రూములు కలిగి గ్రామకంఠంలోని ఇం.నెం.3-78తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తనఖా డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం: 12' వెడల్పు రోడ్డు, దక్షిణం: 12' వెడల్పు రోడ్డు, తూర్పు: 12' వెడల్పు రోడ్డు, పడమర: పూస ఆంజనేయులు గృహము.

తేదీ: 16.02.2025, ప్రదేశం: తెలంగాణ. సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**క్రోమ్ సిలికాన్ లిమిటెడ్**

(పూర్వపు) విబిసి ఫెర్రో అల్లాయ్స్ లిమిటెడ్)

నమోదిత కార్యాలయం: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004.

CIN:L27101TG1981PLC003223 వెబ్‌సైట్: www.chromesilicon.com ఇ-మెయిల్: vbcfalhyd@gmail.com

**31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు**

(మొత్తం రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.12.2024 ఆడిట్ అయినవి | 30.09.2024 ఆడిట్ కానివి | 31.12.2023 ఆడిట్ కానివి | తొమ్మిది నెలల ముగింపు 31.12.2024 ఆడిట్ అయినవి | 31.12.2023 ఆడిట్ కానివి | సం॥ర ముగింపు 31.03.2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము. | 2,246.33 | 1,080.58 | 2,911.49 | 6,835.68 | 5,258.63 | 8,981.14 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మరియు అసాధారణ ఐటమ్స్‌కు పూర్వము). | -243.59 | -215.43 | 10.33 | -1116.02 | 31.52 | -2,484.77 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు పూర్వము, మినహాయించిన ఐటమ్‌ల తరువాత). | -243.59 | -215.43 | 10.33 | -1116.02 | 31.52 | 41.54 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టము) పన్నుల తర్వాత (మినహాయించిన ఐటమ్‌ల తరువాత). | -243.59 | -215.43 | 10.33 | -1116.02 | 31.52 | 41.54 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత). | -243.59 | -215.43 | 10.33 | -1116.02 | 31.52 | -520.33 |
| 6. | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్. (ఒక్కొక్క ఈక్విటీ షేర్ రూ.10/-) | 1,639.50 | 1639.50 | 1,639.50 | 1,639.50 | 1,639.50 | 1639.50 |
| 7. | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | -4599.46 | -4,359.32 | -2941.92 | -4599.46 | -2941.92 | -3,483.44 |
| 8. | నికర విలువ | | | | | | |
| 9. | డెట్ ఈక్విటీ రేషియో | NA | NA | NA | NA | NA | NA |
| 10. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగక పోయిననూ) | | | | | | |
| | (ఎ). బేసిక్ | -1.49 | -1.31 | 0.06 | -6.81 | 0.19 | -3.17 |
| | (బి). డైల్యూటెడ్ | -1.49 | -1.31 | 0.06 | -6.81 | 0.19 | -3.17 |
| 11. | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA | NA | NA |
| 12. | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA | NA | NA |

గమనిక:

1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31.12.2024 నాటి 3వ త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేయడమైనది. 31.12.2024 నాటి 3వ త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.chromesilicon.com నందు కూడా లభ్యమగును.
2. ఆడిట్ కమిటీ సిఫార్సు చేసిన పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలను 14.02.2025న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో పరిగణించి ఆమోదించారు.

బోర్డు ఉత్తర్వు ద్వారా
క్రోమ్ సిలికాన్ లిమిటెడ్ తరఫున
సం/- (పి. రాజు)
డైరెక్టర్
DIN : 09701389

తేది : 14.02.2025
ప్రదేశం : హైదరాబాద్

**OXYGENTA PHARMACEUTICAL LIMITED**

(పూర్వపు) ఎస్.ఎస్. ఆర్గానిక్స్ లిమిటెడ్)

నమోదిత కార్యాలయం : సర్వే నెం.252/1, ఆరూర్ గ్రామం, సదాశివపేట్ మండలం, మెదక్ జిల్లా, మెదక్, తెలంగాణ-502291, ఇండియా, ఫోన్ నెం.040-23355938, CIN: L24110TG1990PLC012038

ఇ-మెయిల్ ఐడిలు: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, వెబ్‌సైట్: www.oxygentapharma.com

**31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల నమూనా**

(రూ.లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 31 డిసెంబర్, 2024 (ఆడిట్ కానివి) | 31 డిసెంబర్, 2023 (ఆడిట్ కానివి) | తొమ్మిది నెలల ముగింపు 31 డిసెంబర్, 2024 (ఆడిట్ కానివి) | సంవత్సరపు ముగింపు 31 మార్చి, 2024 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|
| మొత్తం ఆదాయం | 3,369.43 | 917.83 | 6109.21 | 3,968.45 |
| లాభము(నష్టము) (పన్నుకు, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (496.19) | (349.47) | (1,055.22) | (1,390.87) |
| లాభము(నష్టము) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | (496.19) | (354.61) | (1,055.22) | (1,387.17) |
| లాభము(నష్టము) పన్నుకు తరువాత (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | (392.83) | (377.64) | (814.54) | (347.93) |
| మొత్తం ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత లాభం కలిగియుండి మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత). | (392.83) | (377.64) | (814.54) | (340.82) |
| చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) | 3,698.35 | 3,348.35 | 3,698.35 | 3,348.35 |
| రిజర్వులు (క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి). | | | | (5360.59) |
| ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) (వార్షికము కానిది) | | | | |
| బేసిక్ | (1.07) | (1.12) | (2.27) | (1.09) |
| డైల్యూటెడ్ | (1.12) | (1.07) | (2.27) | (1.04) |

1. పైన తెలిపినట్లు 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు ముగింపు కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి, మరియు **తేది : 14 ఫిబ్రవరి, 2025**న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లచే ఆమోదించడమైనది.
2. కంపెనీలు (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2016 మరియు కంపెనీలు (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015లోని రూల్ 3తో చదువబడుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించినట్లు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను (Ind-AS) అనుసరించి తయారు చేయడమైనది.
3. కంపెనీ వారు సింగిల్ సెగ్మెంట్‌లో ఆపరేట్ చేస్తూ మరియు సింగిల్ సెగ్మెంట్‌కు సంబంధించిన ఫలితాలను ప్రకటించినారు.
4. Ind-AS ఆర్థిక ఫలితాలను సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద చట్టబద్ధ ఆడిటర్ల ద్వారా సమీక్షించడమైనది.
5. పోల్చుకొని చూచు ప్రయోజనం కొరకు ఎక్కడైతే అవసరమైనచో, అక్కడ క్రితం సంవత్సరం/ కాలమునకు సంఖ్యలను రీగ్రూప్ చేయడమైనది.

బోర్డు డైరెక్టర్ల తరపున
Oxygenta Pharmaceutical Limited
సం/-
సాయి సుధాకర్ వెంకినేని
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00733001

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.02.2025

**రాశి రిఫ్రాక్టరీస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : ఇం.నెం.15-145/9, కోదండ రామ్ నగర్, సరూర్‌నగర్, హైదరాబాద్-60

CIN : L26920TG1981PLC003339

**31 డిసెంబర్, 2024 త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూనా** (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసిక ముగింపు 31.12.2024 ఆడిట్ కానివి | 30.09.2024 ఆడిట్ కానివి | 31.12.2023 ఆడిట్ కానివి | తొమ్మిది నెలల ముగింపు 31.12.2024 ఆడిట్ కానివి | 31.12.2023 ఆడిట్ కానివి | సం॥ ముగింపు 31.03.2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరము) | 282.87 | 1,090.56 | 779.28 | 2,426.39 | 2,704.40 | 4,039.64 |
| 2 | ప్రస్తుత కాలానికి నికరలాభం/(నష్టం) (పన్ను, మినహాయించిన /అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (228.43) | 62.62 | (198.50) | (217.00) | 31.57 | 23.40 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించిన/ అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (228.43) | 62.62 | (198.50) | (217.00) | 31.57 | 29.63 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన/ అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (228.43) | 62.62 | (198.50) | (217.00) | 31.57 | 29.63 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తర్వాత కలిగివున్నాయి) | (228.43) | 62.62 | (198.50) | (217.00) | 31.57 | 29.63 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 47.13 | 47.13 | 47.13 | 47.13 | 47.13 | 47.13 |
| 7 | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగినను లేదా కొనసాగక పోయిననూ) | | | | | | |
| | (బేసిక్ & డైల్యూటెడ్) | (4.85) | 1.33 | (4.21) | (4.60) | 0.67 | 0.63 |

**గమనిక :** సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్‌ఎక్స్చేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com వద్ద లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
మెస్సర్స్ రాశి రిఫ్రాక్టరీస్ లిమిటెడ్
కొండా లక్ష్మయ్య
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00573281

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.02.2025

# శివ భక్తుల శ్రమదానం

**అల్వాల్, ఫిబ్రవరి 15( నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ శివ స్వాములు చంద్రన్నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో రోడ్డు గుంతలు గుంతలుగా ఉండడంతో శివ భక్తులు స్వచ్ఛందంగా మట్టి ఇటుక పేల్లలు నింపి రోడ్డు బాగు చేయించుకున్నారు శివ స్వామి భక్తులు





సంపాదకీయం

# పంటల ఉత్పత్తి..

## ఎగుమతులపై కార్యాచరణ కావాలి !

భారతదేశంలో వాణిజ్యపంటలకు కొదువ లేదు. మనదేశ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వాణిజ్య పంటలతో పాటు, ఉప్పులు,పప్పులు పండుతాయి. నూనెగింజలు పండుతాయి. అందులో పసుపు, మిర్చి, పత్తి, ధనియాలు, అల్లం, వెల్లుల్లి, వేరుశనగ, నువ్వులు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు రకరకాల వరిధాన్యం కూడా పండుతుంది. మన నేలలో ఈ పంటలకు అనువుగా ఉన్నాయి. నేలలకు అనువుగా మనకు నదులు, సరస్సులు ఉన్నాయి. క ష్టపడి పండిరచేందుకు అన్నదాతలు సిద్దంగా ఉన్నారు. లేనిదల్లా ప్రోత్సాహం ఒక్కటే. అయినా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తిందామంటే తిండిదొరకని ఎన్నో కుటుంబాలను చూస్తున్నాం. దేశంలో పండుతున్న పంటను ప్రోత్సహించి, ప్రజలకు తిండిగింజల కొరత లేకుండా చేయడం ఒక ఎత్తు. వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించి విదేశాలకు ఎగుమతులు చేయడం మరో ఎత్తు. ఇలా ఒక్క వ్యవసాయంతోనే మన దేశ దరిద్రం తీరుతుంది. భూములు, వనరులు, మానవ వనరులు ఉన్నా ఉపయోగించే నైపుణ్యం ప్రభుత్వాలకు ఉండడం లేదు. అందుకే దేశీయంగా పంటలను ప్రోత్స హించడం లేదు. గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. దీనికితోడు అసవర మున్నా లేకున్నా అన్నీ దిగుమతి చేసుకునేం దుకు అలవాటు పడ్డాం. ఈ క్రమంలో దేశీంగా పసుపు, మిర్చి, పత్తి పంటలు విపరీతంగా పండుతున్నా ధరలు లేక రైతులు దిగాలు పడుతున్నారు. ప్రజలేమో ధరలు పెట్టి కొనలేక బాధపడుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవు తున్నాయి. పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో ఏ శుభకా ర్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పసుపుతో పాటు మిర్చి, అల్లం వెల్లుల్లి కూడా వాణిజ్యస్థాయిలో పండిరచే సత్తా మన రైతులకు ఉంది. అలాంటి పసుపుకు బోర్డు కోసం రైతులు ఏళ్లుగా పోరాడాల్సి వచ్చింది. రైతు తలచు కుంటే పంట పండిరచడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామా బాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా సాగింది. ఇకపోతే పంజాబ్, హర్యానా రైతులు కూడా పంటల గిట్టుబాటు ధరల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. వారి వెనక రాజకీయ కోణాలు ఉన్నాయన్న విషయాన్ని పక్కన పెట్టి వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రకటించడం లేదు. ఇకపోతే తెలంగాణలో పసుసు బోర్డు ఏర్పాటయ్యింది కనుక ఇక వారి కష్టాలు గట్టెక్కాల్సిన అవసరం ఉంది. పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం ఓ రకంగా రైతుల విజయానికి నాంది అనుకో వాలి. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామి నేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి రావండ వంటివన్నీ జాతీయస్థాయిలో సమస్యను చాటాయి. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనంగగా నిలిచింది. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో కూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండిరచడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలమని రైతన్నలు నిరూపించారు. అయితే రైతులు పోరా టాలుచేస్తే తప్ప సమస్యలు గుర్తించకుండా ప్రభుత్వాలు కల్లబొల్లి కబుర్లు చెబుతు న్నాయి. ఇదే తరహాలో మిర్చి బోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఉంది. నిజానికి రైతుల ఆకాంక్షల మేరకు బోర్టులు ఏర్పాటు చేయడో లేదా...పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రోత్సహించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వాల విధి. ఒక బోర్డుల ఏర్పటును పరిశీలిస్తే...కాఫీ ఉత్పత్తులు పెంచ డానికి 1942లో బెంగళూరు కేంద్రంగా కాఫీ బోర్డును స్థాపించారు. రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బర్ బోర్డును స్థాపించారు.టీ ఉత్పత్తి, ఎగుమ తులు పెంచడానికి 1954లో కోల్‌కత్తాలో టీ బోర్డును స్థాపించారు. టొబాకో ఎగుమ తులు పెంచడానికి1976 లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో టొబాకో బోర్డు స్థాపించారు. కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డును 1981లో కేరళలోని కొచ్చిన్ లో స్థాపించారు. ఇలా పంటల దిగుబడిని పెంచి, రైతులకు లాభాలు చేకూర్చడంతో పాటు, ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచడం లక్ష్యంగా ఆయా బోర్డులను పెంచారు. అలాగే ఆయ పంటల ఉత్పత్తులపైనా ఇప్పుడు దృష్టి సారించాల్సి ఉంది. రైతులకు లాభం చేకూర్చేలా ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం అవసరం. పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం,పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం కోసం తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడా నికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింవిగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూర నున్నది. అయితే పంట ఏదైనా దేశీయంగా చవకగా లభించి, ఎగుమతుల ద్వారా రైతులకు ఆర్జన చేసి పెట్టేలా పంటల విధానాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. అప్పుడే గ్రామీణ ఆర్ధిక వ్యవస్త బలోపేతం కావడంతో పాటు, దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడగలదు.

## జయలలిత ఆస్తుల విలువ 4వేల కోట్లకు పైనే

వాటి విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది. అయితే ఇంతకుమించి ఉంటుందని అంటున్నారు. ఇక పోయెస్ గార్డెన్ గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఆదా యానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు అప్పగిం చారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయిన పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం

## - ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే - మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం

**నిజామాబాద్, (నినాదం):**

నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషి యాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడిరది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్లు విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు.



పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామా బాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్సటెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహద పడిరది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబ ట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండిరచి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

## మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు - పెట్టుబుడుల రాక అన్నదాతల ఆందోళన

**గుంటూరు, (నినాదం):**

గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లా డుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపో వడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవ రిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయా దక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించ లేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతే డాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తు



న్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండిరచిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తు న్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదు కోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపా దించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవ రకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

## కేజ్రీవాల్‌కు 'శీష్‌మహల్' ఉచ్చు

**న్యూఢిల్లీ, (నినాదం):**



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెప్టినెంట్ గవర్నర్ వీకే. సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలా సవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికా రిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాస వంతమైన శీష్‌మహల్ ను విస్తరించారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపిం చారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెప్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజీవ్రాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోప ణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీ శాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచి స్తున్నట్లు సమాచారం. ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వరకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృధా చేశారని బీజేపీ ఆరోపించింది. మొత్తానికి ఆప్ అధికా రాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవక తవకలపై కేంద్రం దృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహా గానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజీవ్రాల్‌ను ఓడిరచిన పర్వేష్ వర్మకు ముఖ్య మంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

**న్యూయర్క్:**

ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవు తుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణా లను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించు కుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిం చొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడిరచారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దు కుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడిరచారు. స్పేస్‌లో తేలియాడుతూ ఉండే వ్యోమ గాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్త టంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపో యారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.



సవరణ
ది.02-02-2025న ఈనాడు దినపత్రిక హన్మకొండ, వరంగల్ జిల్లాలో, నినాదం దినపత్రిక కృష్ణా జిల్లాలో ప్రచురించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECCC (21018), వరంగల్ జిల్లాకు చెందిన ఋణగ్రహీత: శ్రీ ముక్కెర వేణుగోపాల్, తండ్రి: కొమురయ్య, సంక్షిప్త డిమాండ్ నోటీసులో NPA యొక్క తేది: 12-01-2025 బదులుగా NPA యొక్క తేది: 24-06-2022 గా చదువుకోగలరు. ఇతరములలో ఎటువంటి మార్పులు లేవు.
సం/- అధీకృత అధికారి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

**విజయవాడ,ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగిం చారు. న్యాయవాదులంద రినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోష కరమని అన్నారు. న్యాయవ్య వస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామ మన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి విరీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిరద న్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించు కుని నేరాలను నియం త్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వ యంతో చాలా కేసులు ఛేదించ వచ్చన్నారు. బాధితు లకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవు దాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుం టూ ముందుకు సాగుదాం అని హెూం మంత్రి అనిత పిలుపునిచ్చా రు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజు ల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతా యని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాల న్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

# తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాముల్కెన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తే నే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై ట్టటెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం తదితరులు పాల్గొన్నారు. హెూంమంత్రి అనిత స్పందించారు. వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించార న్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాదరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

- **మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు**
- **పెట్టుబుడుల రాక అన్నదాతల ఆందోళన**

**గుంటూరు, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపా యల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతు న్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటి స్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతు న్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కీలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడా న్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కీల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లోని వంశీ నివాసాల్లో సోదాలు

**అమరావతి, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్‌కు రెండు దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 94 మంది నిందితులుగా ఉండగా ఇప్పటి వరకు ఏపీ సీఐడీ 40 మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ71గా వంశీ ఉన్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక టీం గాలిస్తోంది. అయితే వంశీని అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల కళ్లు గప్పి 40 నిమిషాల పాటు వంశీ హైడ్రామా ఆడారు. అదే సమయంలో వంశీ ఫోన్ కనపడకుండా పోయింది. నిన్న కూడా ఏపీ సీఐడీ పోలీసులు వంశీకి ఇంటికి వచ్చారు. ఏపీ సీఐడీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా వంశీ నివాసంలో సోదాలు చేశారు. వంశీ భార్య అందుబాటులో ఉండటంతో ఇంట్లో కొన్ని డాక్యుమెంట్లను పోలీసులు సేకరించారు. అలాగే వంశీ నివాసం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించారు. కాగా.. గన్నవరం టీడీపీ కార్యాలయం విధ్వంసం కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీమోహన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన దృశ్యాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా జైలుకు తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు (ఈనెల 27 వరకు) రిమాండ్ ఖైదీగా వంశీ ఉండనున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

# సేవాలాల్ మార్గం ఆచరణీయం

**- జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు**



**అమరావతి,ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** సంత్ సేవాలాల్ ఏపిలో పుట్టినా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని, పేదలు, ప్రత్యేకంగా గిరిజనులు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్త్, హెల్త్, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్‌బై

**అమరావతి, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** జిల్లాలో వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరిగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లు అయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృ ష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వర లో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది ఫ్యాన్ పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరి కొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీ లో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్?కు పరిమితం అయ్యారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు కూటమి వైపు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఘోర ఓటమి, జగన్ తీరుపైనా నేతలు, కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపో తోంది. దీంతో చాలా మంది నేతలు ఆయనకు దూరం గా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రోజున ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని సైతం టీడీపీలో చేరారు. ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆళ్ల నానికి టీడీపీ కండువా కప్పిన సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మూడు నెలల క్రితమే వైసీపీకి రాజీనామా చేసి తాజాగా టీడీపీ గూటికి చేరారు.

# దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

- **మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**అమరావతి, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శు భ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు - సోమశిల రోడ్డు, నెల్లూరుపాళెం - వింజమూరు, సంగం - కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలు పునర్నిర్మాణాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏపీలో రూ.10,50,000 కోట్ల అప్పులున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు రూ.1200కోట్ల మేర స్వాహా చేశారని విమర్శించారు. ఎంపీటీసీలు, సర్పంచులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎన్ని లక్షల కోట్ల అప్పులున్నా, మెరుగైన పాలన సాగిస్తామని ఉద్ఘాటించారు. ఫైనాన్స్ నిధులను రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఇస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# రుషికొండ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు

**- అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల**



**అమరావతి, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే.. ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో దీని గురించి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రుషికొండపై జగన్ సర్కార్ చేపట్టిన నిర్మాణాలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలు చేపట్టడంతో మరోసారి ఇది హాట్ టాపిక్ అయ్యింది. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఖజాజీలబ్గీ÷జీ ఐ।బఠజీల) సీరియస్ అయ్యారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు ఎందుకు బిల్లులు చెల్లించారని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై పయ్యావుల మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశాలు జారీ చేశారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు. ఇకపై ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లులు చెల్లించవద్దని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు లేదా తన దృష్టికి తీసుకు రాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

- **సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం**
- **సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి**
- **హోంమంత్రి అనిత**

**విజయవాడ,ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చన్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷-టం÷-మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని





చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఇదిలావుంటే వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించార న్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాదరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# వైసిపి నుంచి భారీగా వలసలు

**- టిడిపిలో చేరిన పదిమంది తుని కౌన్సిలర్లు**

**- కండువా కప్పి ఆహ్వానించిన మాజీమంత్రి యనమల**

**కాకినాడ, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :**జిల్లాలో వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరుగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరికొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితం అయ్యారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు కూటమి వైపు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఘోర ఓటమి, జగన్ తీరుపైనా నేతలు, కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోతోంది. దీంతో చాలా మంది నేతలు ఆయనకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని సైతం టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆళ్ల నానికి టీడీపీ కండువా కప్పిన సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మూడు నెలల క్రితమే వైసీపీకి రాజీనామా చేసి తాజాగా టీడీపీ గూటికి చేరారు.

# జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌ను ఖమ్మం జైలులో పరామర్శించిన కవిత




**ఖమ్మం, ఫిబ్రవరి15( నినాదం న్యూస్):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.

గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృకృథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు. అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

## ఎంపీ వద్దిరాజు నివాసం వద్ద ఎమ్మెల్సీ కవితకు అపూర్వ స్వాగతం





**ఖమ్మం, ఫిబ్రవరి15(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురం నివాసం వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అపూర్వ స్వాగతం పలికారు. పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం నగర పర్యటనకు వచ్చిన కవిత ఎంపీ రవిచంద్ర ఆహ్వానం మేరకు మధ్యాహ్నం ఆయన నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు,ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు కవితకు ఘన స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చారు, గులాబీ పూలు జల్లారు. ఎమ్మెల్సీ కవిత రాక సందర్భంగా ఎంపీ రవిచంద్ర నివాసం, పరిసరాలు జై తెలంగాణ జైజై తెలంగాణ వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గనాయకత్వం వర్ధిల్లాలి", జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"అనే నినాదాలతో హోరెత్తింది. ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు ప్రముఖులు కవితకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, పార్టీ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకట రమణ,పారా నాగేశ్వర్ రావు, బమ్మెర రాంమూర్తి, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు చీర సారే బహుకరించి గౌరవించారు, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

- డాక్టర్ శ్యాం కుమార్ డాక్టర్ నారాయణ మూర్తి



**ఖమ్మం, ఫిబ్రవరి15(నినాదం న్యూస్):** బంజారాల ఆరాధ్యకుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డాక్టర్లు శ్యాం కుమార్ , నారాయణమూర్తి లు డిమాండ్ చేశారు. శనివారం వీరానరీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన డాక్టర్ శ్యాం కుమార్ , డాక్టర్ నారాయణ మూర్తి లు ప్రసంగిస్తూ బంజారాల ఆరాధ్యకుడు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చడంతోపాటు బంజరాల భాష గోర్ బోలి ను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి , జనాభా దామాషాను అనుసరించి , రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించాలని పేర్కొన్నారు. బంజారాల అభివృద్ధి కోసం తల పెట్టే నిర్మాణాలకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని నామకరణం చేయాలని కోరారు. తొలుత సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పెద్దపాక నాగభూషణం, శ్రీనివాస్‌లి నాయక్ ,షేక్ .నజీమా , జ్యోతి ,సంధ్య ,ప్రమీల ,కృష్ణవేణి, త్రివేణి ,సుశీల , కవిత ,జగదీష్, ఫక్రుద్దీన్ ,వీరన్న, లక్ష్మి, రజిని , వెన్నెల ,అనురాధ ,దేవి, రమ్య, చందు, సంధ్య , స్పందన , విజయ , రాజేష్ , ఝాన్సీ , ప్రమీల , రామ్మూర్తి నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## 17న ఏన్కూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్



**వైరా, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** 17న బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఏనుకూరు మండలంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని ఈ జన్మదిన వేడుకల్లో బి ఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఏన్కూరు కు ఉదయం 9 గంటలకు తరలిరావాలని బిఆర్ఎస్. వైరా నియేజక వర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ అన్నారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏన్కూర్ మండలంలో నాచారం లో ఉదయం 9:30 గంటలకు నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు మేక్కలు నాటే కార్యక్రమం ఏన్కురు లో ఉదయం 10 గంటలకు మసీదులో ప్రార్ధనలు 11 గంటలకు ఏన్కూర్ చర్చిలో ప్రార్ధనలు 12 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమలు నిర్వహించాడం జరుగుతుంది. నియోజకవర్గంలో పరిధిలోని జుళ్లూరుపాడు కారేపల్లి కోణిజర్ల వైరా నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఏన్కుకూరు ఉదయం 9 గంటలకు చేరుకోవాలని వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**దమ్మపేట, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** ఖమ్మం పర్యటనలో భాగంగా వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను ఆమెకు వివరించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, ఫిబ్రవరి15( నినాదం న్యూస్):** ఈ నెల ఫిబ్రవరి 17న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ సారధి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం నిర్వహించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వృక్షార్చన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదనలాల్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాఘభూషణం,కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చూడడమే లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చే వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర కల్పించడంతో పాటు వారు తీసుకువచ్చిన సరుకులకు రక్షణ కల్పించడం మార్కెట్ కమిటీ బాధ్యత అని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో కొందరి ప్రోద్బలంతో శనివారం జరిగిన ఘటన దురద%-%ష్టకరమని అన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల మార్కెట్ కమిటీలో జరిగిన పొరపాట్లకు భవిష్యత్తులో తావు ఇవ్వకుండా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. హమాలీలు, దడువాయిలు, చాటా, ముల్లె కార్మకుల మనోభావాలు దెబ్బతినడం వల్లనే సెక్యూరిటీ ఆఫీసర్ పై దాడికి కారణమైందన్నారు. ఈ ఘటనలో రక్షణ కోసం వచ్చిన పోలీసుల కారు అద్దాలు పగిలిన విషయంలో పోలీసు శాఖ వారే చట్టరీత్యాచర్యలు తీసుకుంటారన్నారు. ఇకముందు మార్కెట్ కమిటీలో జరిగే ప్రతి పనికి పర్యవేక్షణతో పాటు బాధ్యత వహిస్తామని, అవసరమైతే న్యాయపరమైన చర్యలకు కూడా వెనుకాడేది లేదని అన్నారు. ఈ సందర్భంగా ఎఐటియూసి జిల్లా కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ మార్కెట్ కమిటీలో కార్మికులు దశాబ్దాలుగా పని చేస్తున్నారని కానీ కొందరు వారిపై పనిగట్టుకుని చెడు ప్రచారం చేశారన్నారు. యూనియన్లు ఎప్పుడు కూడా దొంగతనాలను ప్రోత్సహించవని గుర్తు చేశారు. ఇటీవల మార్కెట్ కమిటీలో జరిగిన కొన్ని ఘటనలకు బాధ్యులైన వారిని మార్కెట్ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అయితే వారు కార్మికులను రెచ్చగొట్టి శనివారం మార్కెట్ కమిటీలో క్రయవిక్రయాలు జరుగకుండా చేసి అలజడి రేపాలని ప్రయత్నించారని అన్నారు. ఈ విషయంలో దడువాయి, ముల్లె, చాటా, హమాలీ కార్మికులు ఘటనపై చర్చించేందుకు శనివారం సమావేశం కాగా అక్కడ ఉద్రిక్తత వాతావరణం చెలరేగిందన్నారు. ఈ విషయంలో కార్మికులందరూ తమకు జీవనోపాధి కారణమైన మార్కెట్ కు చెడ్డపేరు రావడం ఇష్టం లేదని ఈ విషయంలోనే అందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జె.మల్లేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయంలి చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డిలి తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాల పునర్వైభవానికై చర్యలు చేపట్టాలి

- డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి15( నినాదం న్యూస్):** హైదరాబాద్, నేరేడ్మెట్ లోని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ గా గత నెల 23 వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ రవికాంత్ రావ్ ను డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షులు జహీరుద్దీన్, సమద్ ఇతర సభ్యులు నేడు కళాశాలలో కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణా రాజధాని హైదరాబాద్ లోని డైట్ కళాశాల- గత 60 సం.లు గా ఉపాధ్యాయ విద్యకై విశేషమైన సేవలందిస్తుందని, గత 7 నెలల వ్యవధిలో 4గురు ప్రిన్సిపాళ్ళు మారడం వలన ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. కళాశాలలోముఖ్యంగా D.El.Ed (Diploma in Elementary Education) కోర్సులో తెలుగు, ఇంగ్లీష్ , ఉర్దూ మీడియంలలో మొత్తం 300 సీట్లుండగా హైదరాబాద్ పాత నగరం నుండి 50% ముస్లిం మైనారిటీ విద్యార్థులు, 30% బీసీ ఎస్సి ఎస్టీ వర్గాల నుండి ప్రవేశం పొందుతున్నారని తెలిపారు. కాగా ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో డైట్, హైదరాబాద్ లో విద్యార్థులకుఅవకాశం కల్పించనందువలన 300 మంది స్థానిక అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతున్నట్లు వారు వివరించారు. ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, స్లైడింగ్ ద్వారా కళాశాలలోని సీట్లను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని, రాష్ట్రం లోని ఇతర 9 డైట్ లలో మాదిరిగా గెస్ట్ లెక్చరర్స్ ను కొనసాగించాలని ఈరోజు కలిసి ప్రాతినిధ్యం చేసినట్లు ప్రభుత్వ డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షుడు జహీరుద్దీన్ తెలిపారు. సంబంధిత పాఠశాల విద్య అధికారులతో చర్చించి నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు, సమస్యను పరిష్కరించగలనని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికాంత్ రావ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిట వరం

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ని అందజేసిన సొంటిరెడ్డి పునారెడ్డి




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదల పాలిటి పెన్నిధి అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అరుకులైన పేద ప్రజానీకం ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి సూచించారు.

## తెయూలో ఘనంగా షబ్బీర్ ఆలీ జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో పరిపాలన భవనంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ మాట్లాడుతూ షబ్బీర్ అలీ ఎన్ ఎస్ యు ఐ నుండి కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా ఎదిగిన షబ్బీర్ అలీ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ముఖ్యంగా నేటి యువతరానికి ఆయన నాయకత్వం పాఠాలు స్ఫూర్తి అన్నారు. ఆయన 1989లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై, 31 ఏళ్లకే చెన్నారెడ్డి మంత్రివర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా, మత్స్యశాఖ ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని, 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో విద్యుత్, బొగ్గు, మైనారిటీ సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖల మంత్రిగా పని పనిచేసి ఆయా శాఖల అభివృద్ధి పై చెరగని ముద్ర వేశారని ఆయన అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి నిజామాబాద్ ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా అప్పటి ప్రభుత్వం వైఫల్యా లను ఎండగట్టి ప్రతిపక్ష నాయకునిగా సమర్థవంతంగా సేవలందించారని ఆయన కొనియాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి జిల్లాలో ఎక్కడెక్కడ ఏ నియోజకవర్గాల్లో నిధులు అవసరమో గుర్తించి ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన షబ్బీర్ అలీ మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయ గౌడ్ ,భాస్కర్, హరీష్, హరినాథ్ , భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సిఐకి సన్మానం



**అల్వాల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ కి ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు వచ్చిన నేపథ్యంలో వారికి శాలువా కప్పి శుభాభినందనలు తెలియచేసిన మచ్చ బొల్లారండివిజన్ బీజేపీ నాయకులు అజయ్ రెడ్డి , కందుకూరి కరుణశ్రీ, మాచెర్ల శ్రీనివాస్,ఉదయ్ ప్రకాష్, అనురాధ, తూప్రాన్ లక్ష్మణ్, జేఏసీ సురేందర్ రెడ్డి, రవి కిరణ్, తదితరులు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాభవనకు ప్రతీక

- ఎమ్మెల్యే వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ తండా-2 గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని, ఆయన బోధనలు ఆదివాసీ, గిరిజన సమాజ అభ్యున్నతికి తోడ్పడటమే కాకుండా, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభిపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ నాయక్, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ సింగ్, అమర్ సింగ్, నగేష్, ఆకుల భాస్కర్, దశరథ్, హనుమంత్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు పదాల మనోజ, శాంత బాయ్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్,ఉపాధ్యక్షులు గోనె బల్వంత రెడ్డి,కూన రాంచందర్ గౌడ్,జనరల్ సెక్రెటరీ నల్ల లింగంగౌడ్,జాయింట్ సెక్రెటరీ కారింగుల శివరాజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, జయశంకర్ గౌడ్,ట్రేజరర్ కూన శ్రీరాములు గౌడ్,సభ్యులు ప్రతాప్ యాదవ్, రామచంద్ర ముదిరాజ్, శ్రీరాములు,కృష్ణ స్వామి, శ్రీనివాస్, బలరాం,భక్తులతో గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో, వివాహ వేడుకలు, పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లి 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసారు. మహేందర్ యాదవ్ ఎమ్మెల్సీ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించిన గిరిజనులందరికీ ధన్యవాదాలు

- జర్పుల దశరథ్ నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని మునుపెన్నడు కనీ విని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన కడ్తాల్ మండల బంజారా ముద్దుబిడ్డలకు అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు పెద్దలకు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్‌లి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న బంజారా ముద్దు బిడ్డలు పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని సేవాలాల్ జయంతిని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే బంజారా గ్రామపంచాయతీని రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఇప్పటినుండి మండలంలో గాని రాష్ట్రంలో ఎక్కడైనా సరే గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చిన తన ప్రాణాన్ని అడ్డుపెట్టి కాపాడుకుంటానని తెలిపారు. ఇప్పటినుండి గిరిజనులు ఎవరు చేతి కింద పని చేసి బతకాల్సిన అవసరం లేదని తన జాతిజనుల కోసం పోరాడాలని సూచించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు జిల్లా గిరిజన నాయకులు మండల గిరిజన నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచులు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఏజీ వర్సిటీలో రేపు సేవాలాల్ జయంతి



**మహేశ్వరం, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న గిరిజన, లంబాడ ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మాలోత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 17న రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ మెంబర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్, హార్టికల్చర్ ,వెటర్నరీ యూనివర్సిటీల నుండి విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండల ఎల్లమ్మకు ఎద్దుల బండ్ల ప్రదక్షిణలు



**కొడంగల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కొడంగల్ ప్రజల ఇలవేల్పు బండల ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు రెండో రోజు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణ శివారులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బండల ఎల్లమ్మ తల్లి ని కొడంగల్ ప్రజలు ఇలవేల్పు గా కొలుస్తారు. ప్రతిఏటా ఫిబ్రవరిలో శివరాత్రి కి ముందుగా జరిగే జాతర ఉత్సవాలు మూడురోజుల పాటు జరుపుకుంటారు. మూడురోజులు జరుపుకునే జాతర ఉత్సవాల్లో మొదటి రోజు శుక్రవారం పట్టణం నుండి మహిళలు బోనాలు లతో బయలుదేరి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం రథం లాగారు.రెండోరోజు శనివారం సాయంత్రం కొడంగల్ పట్టణ ప్రజలతోపాటు సమీప గ్రామాలైన ఎన్కెపల్లి, రేగడిమైలారం నుండి రైతులు ఎద్దులను, బండ్లను రంగురంగులతో ముస్తాబుచేసి ఎడ్లబండ్లతో అమ్మవారి దేవాలయానికి చేరుకుని గుడిచుట్టు ఎద్దుల బండ్ల ప్రదక్షిణలు చేశారు.మూడోరోజు ఆదివారం పెరుగుబసంతంతో జాతర ఉత్సవాలు ముగిస్తారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి





- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మిక తనిఖీ

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి15(నినాదం న్యూస్):** కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. శనివారం కీసర మండలంలోని బోగారంలో గల మేడ్చెల్, ఖైరతాబాదు, అంబర్ పేట్ లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవత తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. అవసరమైన మరమ్మత్తులు చేయించేందుకు అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెం కొంచెంగా మినహాయించి మరమ్మత్తులు చేయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూలులోని వంట శాలను, స్టోరురూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరురూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టరు స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనులో ఏమి వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఫేజ్ జెఈఈలో 89 శాతం సాధించిన కె.తరుణ్ ను కలెక్టరు అభినందించారు. తరుణ్ కు అవసరమైన స్టడీ మెటీరియల్ ను, అవసరమైన చేయూతనందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహసీల్దారు అశోక్, ఇంఛార్జి ప్రిన్సిపల్ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ భోదనలు అనుసరణీయం

- బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి అనుసరణీయమని పటన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని రాళ్ల కత్వ తాండ, ఐలాపూర్ తాండ, వెలిమెల తాండ, కొల్లూరు తాండ లలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనపూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారులు పి.పి. రాథోడ్, నాగేశ్వర్ నాయక్, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కర్త



- తెలంగాణ గిరిజన సంఘం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) :** సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కర్త అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ధర్మానాయక్, శ్రీరామ్ నాయక్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లిలో తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ 286వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి లు పాల్గొన్నారు. కే పి హెచ్ బి కాలనీ రమ్య గ్రౌండ్ నుండి టెంపుల్ బస్ స్టాప్, రోడ్ నెంబర్ 2 జేఎన్టీయూ, ఫోరం మాల్ మీదుగా 5వ ఫేస్ కమ్యూనిటీ హాల్ వరకు వందలాదిమంది గిరిజనులు జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు ఆరాధించే సంత్ సేవాలాల్ మహారాజ్ ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా సేవాగడ్ లో పుట్టి మహారాష్ట్ర పోరియాగడ్ లో అమరుడయ్యారని తెలిపారు. ఆయన జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బంజారాలు ఉత్సవాలను నిర్వహిస్తారని అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతిని నాశనం చేసే విధంగా ఇతర మతాల సంస్కృతిని గిరిజనులపై బలవంతంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో తరతరాలుగా కోట్లాదిమంది బంజారాలు తమ మాతృభాష మాట్లాడుతూ ఉనికిని చాటుకుంటున్నారని భాషకు లిపి లేకపోవడం వలన కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 90 శాతం మంది బంజారా గిరిజనులు ఓట్లు వేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కె ఫణి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ, సిపిఎం పార్టీ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే.శివకుమార్, ఆర్.చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి కే.కృష్ణానాయక్, మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్.శ్రీను, పి.గోపాల్ పాల్గొన్నారు. భారీ ర్యాలీ అనంతరం నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి, భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు.

## విజయ గణపతి లారీ అసోసియేషన్ సభ్యుల నిరసన



**అల్వాల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద శనివారం అల్వాల్ విజయ గణపతి లారీ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు నల్ల బలవంత రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లారీల వే బిల్లు చెల్లించిన్నప్పటికి ఎస్ఓటి అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారి ఇసుక లారీలను కూడా సీజ్ చేసి వ్యాపారానికి ఆటంకం కలిగిస్తున్నారని అల్వాల్ పోలీసులకు వారు విన్నవించుకున్నారు. విజయ గణపతి లారీ అసోసియేషన్ సభ్యులు సిఐ రాహుల్ దేవ్ కు అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. అసలు వ్యాపారాలు సరిగా నడవక కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో ఇది ఒక బాధ అని తమ బాధలను తొలగించి వ్యాపారం జరిగే విధంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



**జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పార్కుకు గాను ప్రత్యామ్నాయ రోడ్డు కోసం.. భూసేకరణ నిమిత్తం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు శనివారం క్షేత్రస్థాయి భూపరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మ్యాప్ లను పరిశీలించి మురారిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజయ్ వాటర్ ముందు నుండి రోడ్డుకై స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.**

– మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి15(నినాదం న్యూస్)

## బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్

- నీలం మధు ముదిరాజ్




**జిన్నారం/ పటాన్‌చెరు ఫిబ్రవరి 15 ( నినాదం న్యూస్):** బంజారాల సంఘ సంస్కర్తగా, ఆధ్యాత్మిక గురువుగా, ప్రకృతి ప్రేమికుడిగా బంజారాల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడి చిత్రపటానికి చిట్కుల్ లోని ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సంత్ సేవాలాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా వున్న లంబాడా,బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా వున్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని కొనియాడారు.

బంజారాల హక్కులు, నిజామ్, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా.. 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ కీలక భూమిక పోషించారని తెలిపారు. ఆంగ్లేయులు, ముస్లిం పాలకుల ప్రభావాలకు లోను కాకుండా, ఇతర సంప్రదాయాల్లోకి బంజారాలు మారకుండా సేవాలాల్ ఎంతగానో కృషి చేశారన్నారు. తద్వారా బంజారాలకు ఆయన ఆరాధ్య దైవమయ్యాడు. అలాంటి మహనీయుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

## ఎల్లమ్మ తల్లీ దీవించు మమ్ము

- బండల ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ ఫిబ్రవరి 15 నినాదం న్యూస్:** కొడంగల్ పట్టణం లో వెలసిన బండల ఎల్లమ్మ తల్లిని మాజీఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు.ప్రతిఏటా జరిగే బండల ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రకారం శుక్రవారం నుంచి జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి శనివారం బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.కొడంగల్ ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరినట్లు ఆయన తెలిపారు.అనంతరం కొడంగల్ పట్టణంలో వృక్షార్చన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు మధుసూధన్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, శేరినారాయణ రెడ్డి, కోట్లమైపాల్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మహేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 15 ( నినాదం న్యూస్):** సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు సందర్భంగా తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి మండల కేంద్రం లో గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. తన ఆట పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. సేవాలాల్ మహరాజ్. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వివిధ తండాల గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు , సింగిల్ విండో డైరెక్టర్లు మెంబర్స్, గిరిజన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే పట్టంగట్టాలి

- పట్టభద్రులకు మానకొండూర్ ఎమ్మెల్యే పిలుపు



**కరీంనగర్, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికే అఖండ మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు,పట్టభద్రులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని లక్ష్మినర్సింహ కన్వెన్షన్ లో పట్టభద్రుల దశ-దిశ పేరిట నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పరిచయం అక్కర లేని వ్యక్తి అని, కష్టపడి ఎదిగిన ఆయన విద్యారంగానికి అందించిన సేవలు శ్లాఘనీయన్నారు. విద్యాసంస్థలను స్థాపించిన నరేదంర్ రెడ్డి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. విద్యారంగ సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలను తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో పట్టభద్రుల సమస్యలను తీర్చగలుగుతారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నరేందర్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపైననే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. పట్టభద్రులు విజ్ఞతను ప్రదర్శించాలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విషయంలో పట్టభద్రులు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కోరారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని పట్టభద్రులు గుర్తించుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనపై నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత విద్యావంతులైన నిరుద్యోగులు, పట్టభద్రులపైన ఉందని ఆయన పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుతంగా పాలన సాగిస్తున్నారని, ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వీలుగా మెగా డీఎస్సీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నదని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు. అంతే కాకుండా జాతీయ విద్యాసంస్థలను తీసుకు రావడానికి ఆయన హామీ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారాలు చేయించడానికి ప్రత్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఎదుగుతున్న వ్యక్తిని లాగేయాలనే ప్రయత్నంలో భాగమే ఈ తప్పుడు ప్రచారాలని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు వాస్తవాలు గ్రహించి విజ్ఞతను ప్రదర్శించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నరేందర్ రెడ్డి పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- భవిష్యతులో అన్ని విధాలుగా అండగా ఉంటా
- భరోసా కల్పించిన హుజురాబాద్ ఎమ్మెల్యే



**జమ్మికుంట, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి తన మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రైవేట్ కంపెనీ తరఫున వ్యాపార టూర్ కోసం బ్యాంకాక్ వెళ్లిన హుజురాబాద్ మండలం చేల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల సృజన్ అక్కడ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో అతను ప్రస్తుతం బ్యాంకాక్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న సృజన్ భార్య స్నేహ గారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కలుసుకుని భర్తను స్వదేశానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల ఆవేదనను గమనించిన ఎమ్మెల్యే తక్షణమే చర్యలు ప్రారంభించారు. బ్యాంకాక్‌లోని అధికారులతో పాటు, సృజన్‌ను పంపిన ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి అతని తిరుగు ప్రయాణానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నారు. బాధితునికి న్యాయమైన హక్కులు. బ్యాంకాక్ పంపిన కంపెనీ సృజన్‌కు లభించాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను అందించాల్సిందే అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అతని వైద్య ఖర్చుల పైనా ప్రత్యేకంగా దృష్టి సారించి, కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కౌశిక్ రెడ్డికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు కౌశిక్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల సృజన్ కుటుంబ సభ్యులు తనకు కృతజ్ఞతలు తెలిపారు. "బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ పేర్కొన్నారు. మానవత విలువలకు నిలువెత్తు నిదర్శనం స్వదేశం వదలి విదేశాల్లో చిక్కుకుపోయిన బాధితుడికి సహాయం చేయడం ద్వారా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన సేవా తత్వాన్ని మరోసారి చాటారు. ఆయన స్పందనను నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంలో విఫలం

- బీఆర్ఎస్వీ నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్



**జమ్మికుంట, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగిస్తున్న ఇప్పటివరకు స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో పూర్తిస్థాయిలో విఫ్లమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యారంగాన్ని అన్ని రంగాల కంటే మెరుగ్గా ఉంచుతామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విద్యార్థులను పట్టించుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు.. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టే లక్షల బడ్జెట్లో కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే అయితాయని వాటిని కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు . ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫీజులు చెల్లించాలని లేకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కాలేజీలు మూసివేసే ధోరణిలో ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులకు విద్య దూరమయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ గ్రామీణ ప్రాంత కాలేజీలు మూతపడే దిశగా మారాయని రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్రంలో అతిపెద్ద వ్యవస్థ విద్యావ్యవస్థ అని అలాంటి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని లేనియెడల బిఆర్ ఎస్వీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అనిల్, రాకేష్, శ్రీ శశాంత్ పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్





**జమ్మికుంట, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్. నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జ్ రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు రాధాకృష్ణ వేణుగోపాల్ భర్త అయిత సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంఘసంస్కర్త సంత్ సేవాలాల్

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** సామాజిక సంఘసంస్కర్త సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కోతి రాంపూర్ లోని చౌరస్తాలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన సేవాలాల్ మహారాజు 286వ జయంతి ఉత్సవాలలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు సంచార జీవనం కాకుండా, స్థిర నివాసం ఏర్పరచుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్లే విధంగా కృషిచేసిన మహనీయుడని అన్నారు మూఢనమ్మకాలను సామాజిక రుగ్మతలను రూపుమాపాలని కృషిచేసిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు వ్యవసాయం విద్యతో విజ్ఞాన సమాజంలో ముందుకెళ్లాలని మార్గదర్శనం చేసిన చైతన్య శీలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ నాయక్, ప్రేమ్ నాయక్,రాజ్ కోటి, జేరిపోతుల వాసు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం పార్లమెంట్‌లో పెట్టాలి

- కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర పోస్టల్ సంఘం అధ్యక్షులు మహేందర్



**జమ్మికుంట, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుకలు హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో ఎస్టీ పోస్టల్ అస్సోసియేషన్ డివిజన్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో పాల్గొన్న ఏఐపిఈయు రాష్ట్ర అధ్యక్షులు ఉకంటి మహేందర్ ఉద్యోగులు సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికి ఆదర్శనీయమని, హింస పాపమని, అహింసా మార్గమమే ఉత్తమని, మత్తు ధూమపానం శాపం అని హితవు పలికి బంజార జాతికే కాదు యావత్తు భారత జాతికి ఆదర్శ పురుషుడ య్యారన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టలను ముందుగానే ఉహించి అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారన్నారు. ఆ తరుణంలో బంజారాలు రాజుల కాలం నుండి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే క్రమంలో బ్రిటిష్ పాలకులు బంజార సమాజాన్ని అనేక ఇబ్బందులకు గురించేసే వారని, ఆ పరిస్థితుల్లోనే బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారాని వారి బోధనల ద్వారానే బంజార జాతి పురోగమిస్తుందని అందుకే వారిని అధ్యాత్మిక గురువుగా భారత దేశంలో ఉన్నా 12 కోట్ల బంజార సమాజం కొలుస్తుందని అందుకె వారి ఆశయాలు సిద్ధాంతాలు బోధనలు కొనసాగించేలాగా భారత ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహాన్ని పార్లమెంట్ ప్రతిష్టించాలని కోరారు ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ చిలుకమారి ప్రవీణ్, ఏఐపిఈ గ్రూప్ సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, ఉద్యోగులు సందీప్,మోలుగురి శ్రీనివాస్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, బండి సతీష్, మొలుగు స్వామి, మడుపు రాజేష్, ల్యాందిగే శివాజీ, అపూర్వ మరియు పోస్టల్ వినియోగ దారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఈ వేడుకలకు హాజరైనా ఉద్యోగులకు పోస్టల్ వినియోగ దారులకు నిర్వాహకులు మిఠాయిలు పంచారు.

## ప్రైవేటు పాఠశాలల కొరకు విశిష్టమైన సేవలు అందిస్తా

- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా 5 మండలాలలో పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావునే గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారునిజామాబాద్ జిల్లా నందిపేట్, డంకేశ్వర్ ,నవీపేట్, మాకులూర్, ఆలూరూ మండల కేంద్రాలా పట్టబద్రులు టీచర్లతో రాజనగర్ పద్మశాలి సంఘంలో జరిగినటువంటి ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో ట్రస్మ బలపరిచిన నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విచ్చేయడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, నేటి వరకు ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది కొరకు నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని. నేడు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆరు సంవత్సరాల పాటు ప్రైవేటు పాఠశాలల కొరకు విశిష్టమైన సేవలు అందిస్తానని అట్లాగే ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తనకు వచ్చే 72 నెలల వేతనాన్ని ప్రతి మండల కేంద్రంలో యువత అభ్యున్నతికి రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది.. ఇట్టి రిసోర్స్ కేంద్రాల్లో మండలానికి చెందినటువంటి నిరుద్యోగ యువత అనేక రంగాల్లో శిక్షణను పొంది భవిష్యత్తును బంగారమయం చేసుకోవడానికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ రిసోర్స్ కేంద్రాల్లో ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా సేవలు అందిస్తానని తెలిపారు.. గతంలో ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న కాలంలో కోవిడ్ సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయునికి రెండువేల గౌరవ వేతనం మరియు 25 కిలోల బియ్యాన్ని ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్య కరస్పాండెంట్ కు మధ్య జరుగుతున్న ఎన్నికలని కష్టాలను తెలిసిన వ్యక్తి కాబట్టి తనకు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది. తనకు ఓటర్ లిస్టులో 47వ నంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు రాస నిత్యానందం గారు, జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గోజూరి అరుణ్ గారు, ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పండ్ల రమేష్ గారు, ఉమ్మడి నందిపేట్ మండల ట్రస్మ అధ్యక్షులు శ్రీ చుక్కబొట్ల దేవన్న గారు మరియు నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మరియు 500 మంది ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు

**కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్) :** కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎం.ఎల్.సి గా పోటి చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ఎస్ సి , ఎస్ టీ బ్యాక్ లాగ్ పోస్టులను వారి జనాభా ఆధారంగా %జా% లకు 18 శాతం రిజర్వేషన్ పెంపునకు కృషి చేసి భర్తీ చేయిస్తానని, ఎస్ టీ లకు 10 శాతం ఉండేటట్లు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయిస్తానని, ఎస్ సి , ఎస్ టీ నిరుద్యోగ యువకులకు వారి అర్హతలకు అనుగుణంగా ప్రతి పాత జిల్లా కేంద్రాలలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగాలు వచ్చేవరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకునేటట్లు కృషిచేస్తానని ఇచ్చిన హామి మేరకు వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు. కావున ఎస్.సి, ఎస్.టి వర్గాల ఉద్యోగులు, పట్టభద్రులు శ్రీ వుట్కూరి నరేందర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుంగా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం సభ్యులు జి. శంకర్, బి. రాజు పాల్గొన్నారు.



## ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి న్యాంతబాద్ జనార్ధన్



**కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్) :** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి న్యాంతబాద్ జనార్ధన్ నామినేషన్ వేయగా అది కొన్ని సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ కావడంతో ఆయన శనివారం కరీంనగర్‌లోని ఎన్నికల కార్యాలయంలో ప్రసన్న హరికృష్ణను కలిసి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలనే లక్ష్యంతో విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణకు తన మద్దతు ఇస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ ఎన్నికల వార్ వన్ సైడ్ కావాలని పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణకు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్ట భద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయమన్నారు. ఆయన గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్) :** స్థానిక నగరం లోని కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జాతీయ ఆవిష్కరణ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మార్గ దర్శకత్వంలో పాఠశాలలో స్థాపించబడిన స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఈ వేడుకను నిర్వహించింది. పాఠశాల విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, డిజైన్ ఆలోచన ఆవిష్కరణ, ఆదర్శం మరియు వ్యవస్థాపక మనస్తత్వాన్ని ప్రోత్సహించడం పాఠశాల ఆవిష్కరణ మండలిని స్థాపించడం యొక్క ప్రధాన లక్ష్యాలు. పాఠశాల విద్యార్థులలో కొత్త ఆలోచనలను రేకెత్తించడం ఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమంలో అనేక కార్యకలాపాలు నిర్వహించినట్లు పాఠశాల ఆవిష్కరణ మండలి కన్వీనర్ శ్రీ లలిత్ మోహన్ సాహు తెలిపారు. విద్యార్థులు నూతనంగా ఆలోచించడానికి మరియు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి కొత్త మార్గాలను అన్వేషించడానికి వివిధరకాలైన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పోస్టర్ తయారీ, ప్రోటోటైప్ నిర్మాణం మరియు ప్రయోగాత్మక రూపకల్పన వంటి వివిధ పోటీలలో చురుకుగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ హనుమంత రావు ప్రశంసాపత్రాలను అందజేశారు. పాఠశాల ఆవిష్కరణ మండలి ఆధ్వర్యంలో పాఠశాలలో ఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు ఆవిష్కరణలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో పారమిత దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను ప్రేరేపించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, పారమిత విద్యార్థులు గతంలో తమ ఆవిష్కరణల ద్వారా వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సైన్స్ ప్రదర్శనలలో పాల్గొని అవార్డులు సాధించారని పారమిత పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత, రమణ, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ గోపీకృష్ణ, పాఠశాల ఆవిష్కరణ మండలి కన్వీనర్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో. భవాని,నాగరాజు, రాము, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవని



# గర్భంలో బిడ్డ ఆరోగ్యంగా ఉండాలా..

ప్రెగ్నెన్సీ టైమ్ మహిళలకు సవాళ్లతో కూడుకున్నది. ఈ సమయంలో వారు తమను తాము మాత్రమే కాకుండా కడుపులో ఉన్న బిడ్డను కూడా చూసుకోవాలి. గర్భధారణ సమయంలో మహిళలు ఆహారపు అలవాట్లను జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్య నిపుణులు ఎల్లప్పుడూ సలహా ఇస్తుంటారు. సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలు గర్భధారణ సమయంలో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని చెబుతారు. గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో ఏది తింటే కడుపులో ఉన్న బిడ్డకు కూడా పోషకాహారం అందుతుందో నిపుణులు సూచిస్తుంటారు. మహిళలు తమ ఆహారంలో పండ్లు, కూరగాయలతో పాటు పప్పలను కూడా తీసుకోవచ్చు. దీంతో వారికి ప్రొటీన్‌తో పాటు అన్ని రకాల పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. పెసరు పప్పు..: పప్పు ధాన్యాల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. ఈ జాబితాలో పెసరు పప్పు కూడా ఉంది. గర్భధారణ సమయంలో స్త్రీ దీనిని తింటే ఆమె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. విశేషమేమిటంటే ఇందులో కొవ్వు తక్కువ పరిమాణంలో ఉంటుంది. కానీ ఫైబర్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్యలు నయమవుతాయి. మసూర్ పప్పు: మసూర్ పప్పులో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. శరీరంలో ఐరన్ లోపం ఉంటే రక్తహీనత ఏర్పడుతుంది. గర్భధారణ సమయంలో ఈ పప్పు తింటే రక్తహీనత రాదు. అందుకే మసూర్ పప్పును మీ డైట్ లో చేర్చుకోండి. కంది పప్పు..: గర్భధారణ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి మీ డైట్ లో కందిపప్పును చేర్చండి. కందిపప్పులో ఫోలేట్ పుష్కలంగా లభిస్తుంది. ఇది అవసరమైన పోషకాలను అందిస్తుంది.గర్భధారణ సమయంలో మహిళలు తమ ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పప్పలను సరైన పరిమాణంలో ఆహారంలో చేర్చుకుంటే, అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.



## సరిగా ఉడకని అన్నం తినడం ఎంత ప్రమాదకరమో తెలుసా?



మన భారతదేశం అంటే వ్యవసాయ ఆధారిత దేశం. మన దేశంలో ఎక్కువగా వరి ఇంకా గోధుమ పండిస్తారు. ఇందులో చాలామంది కూడా అన్నం ఆహారంగా తీసుకుంటారు. కొంతమంది రోజులో త్రీ టైమ్స్ అన్నమే తింటే మరికొందరు ఉదయం టిఫిన్, చేసి, మధ్యాహ్నం, రాత్రి రైస్ తింటుంటారు. ఇక అన్నం లో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్స్ అనేవి ఉంటాయి.ఇక ఇవి శరీరానికి కావల్సిన శక్తిని బాగా అందిస్తాయి. అయితే అన్నం ఎవర యినా వండుకుంటారు. కొందరు గ్యాస్, కుక్కర్లో వంట చేసుకుంటే మరికొందరు పొయ్యి మీద వంట చేసుకొని తింటారు. ఇక అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదే అయినా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు అవి ఏంటో ఇప్పుడు తెల్సుకుందాం. ఇక ఈ రోజులో మనం తినే ఆహారాలు ఎక్కువగా అనేక రసాయనాలతో నిండి ఉంటున్నాయని అందరికి తెలుసు. మన జీవనశైలిలో మనకు తెలియకుండానే ఈ హానికరమైన రసాయనాలను మనం తీసుకుంటున్నాం. అయితే ఫ్యూచర్ లో ఇది చాలా ప్రమాదాన్ని కలిగిస్తుందంటున్నారు వైద్యులు. ముఖ్యంగా మనం వండుకునే బియ్యం సరిగ్గా ఉడకకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయంట. ఉడకకుండా తినడం వలన క్యాన్సర్ బారిన పడి, చనిపోయే ప్రమాదం ఉన్నదంట. అందువలన తప్పనిసరిగా, అన్నాన్ని తప్పనిసరిగా ఉడికించి తీసుకోవాలంటున్నారు నిపుణులు. అంతే కాకుండా బియ్యాన్ని నీటిలో నానబెట్టి తీసుకోవడం ఇంకా మంచిదంట. దీనివలన ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవంట.

## ఏ వైపు తిరిగి పడుకోవడం మంచిది



నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. మానవ శరీరంలో నిద్ర అనేది కీలక పాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి తప్పనిసరిగా ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవాలి అంటారు వైద్యులు. అయితే కొంత మంది తమ వర్క్ బిజీ లైఫ్‌లో సరిగా నిద్రపోవడం లేదు. మరికొంత మంది మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం వలన నిద్రపోవడం లేదు. ఇంకొంత మంది స్మార్ట్ ఫోన్‌కు బానిసై నిద్రకు భంగం కలిగిస్తున్నారు. కానీ సరైన సమయంలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే కొంత మందికి పడుకున్నాక అస్సలే నిద్ర పట్టదు. ఏ వైపు తిరిగి పడుకోవాలో కూడా తెలియదు. కాగా, దాని గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఏ వైపు తిరిగి పడుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది. అలాగే త్వరగా నిద్రపడుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్యులు. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన జీర్ణక్రియ బాగుంటుందంట. ఎడమవైపు నిద్రిస్తున్నప్పుడు మీ కడుపు, ప్యాంక్రియాస్ యొక్క స్థానం మెరుగైన డ్రైనేజీని అనుమతిస్తుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ప్రస్తుతం చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఎడమ వైపు తిరిగి పడుకోవడం చాలా మంచిదంట. అంతే కాకుండే వెన్ను నొప్పితో బాధపడేవారు ఎడమవైపు తిరిగి పడుకోవడం మరీ మంచిదంట. ఇలా ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన గుండె పనితీరు కూడా బాగుంటుంది అంటున్నారు నిపుణులు.మీ ఎడమ వైపున పడుకోవడం వల్ల మీ గుండె పై ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త ప్రసరణను మెరుగుపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే గుండె మీ శరీరానికి ఎడమవైపు ఉంటుంది, కాబట్టి మీ ఎడమ వైపున నిద్రపోవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## పదే పదే పొత్తికడుపులో నొప్పి వస్తుందా..!

పొత్తికడుపులో నొప్పి అనేది చాలా సహజం. అయితే ఇది కొన్నిసార్లు కామన్‌గా ఉండొచ్చు, కానీ ఇది అధికమైతే మన జీవితాన్ని అనేక సమస్యల్లోకి నెట్టేసే అవకాశం ఉన్నదంటున్నారు వైద్యులు. పొత్తికడుపు నొప్పి అనేది అనేక రకాల సమస్యల వలన వస్తుందంట. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 1. పొత్తి కడుపు నొప్పి అనేది క్యాన్సర్‌కు సంకేతం అంటున్నారు వైద్యులు. కొన్ని రకాల క్యాన్సర్స్ పొత్తికడుపులో నొప్పిని కలుగజేస్తాయంట. అందువలన ఈ నొప్పి అనేది పదే పదే రావడం, గంటల తరబడి నొప్పిగా ఉన్నట్లు అనిపిస్తే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలంట.2. అపెండిక్స్ అనేది కామన్ సమస్య. పెద్ద పేగులో ఉండే చిన్న సన్ని గొట్టం ఎర్రబడినప్పుడు ఈ సమస్య వస్తుంది. అయితే ఈ అపెండిక్స్ సమస్య ఉన్నప్పుడు కూడా పొత్తికడుపులో నొప్పి వస్తుందంట.3. ప్రస్తుతం చాలా మంది యూత్, వృద్ధులను అధికంగా వేధిస్తున్న సమస్య మలబద్ధకం. ఈ సమస్య ఉన్నవారికి కూడా పొత్తి కడుపులో నొప్పి వస్తుందంట.4. గ్యాస్ , అసిడిటీ సమస్యలకు పొత్తికడుపు నొప్పి కూడా కారణం కావచ్చునంట.గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ అని పిలిచే యాసిడ్ రిఫ్లక్స్, కడుపు ఆమ్లాలు మీ గొంతును, కడుపుతో కలిపే భాగంలోకి వచ్చినప్పుడు వస్తుంది. దీని కారణంగా ఛాతీ, గొంతులో మంటగా అనిపిస్తుంది. 5. అలాగే కొంత మంది మహిళల్లో గర్భాశయ సమస్యలు, నీటి బుడగలు లాంటివి ఉండటం, పీసీఓడీ లాంటి సమస్యలు ఉన్నవారిలో కూడా పొత్తికడుపులో నొప్పివస్తుందంట.

మార్కెట్



## హైదరాబాద్ కంపెనీ స్టాక్ అద్భుతం

- **రూ. 3 నుంచి 525 కు పెరిగిన షేర్ ధర**
- **లక్షకు రూ. 1.34 కోట్లు!**

అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాల కారణంగా.. గత కొంత కాలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్న సంగతి తెలిసిందే. వరుసగా 8 సెషన్లు సూచీలు పడిపోయాయి. కిందటి సెషన్లో కూడా (ఫిబ్రవరి 14న) సూచీలు నేలచూపులు చూశాయి. ఈ క్రమంలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి సూచీ సెన్సెక్స్ 200 పాయింట్ల పతనంతో 75,939 వద్ద ఉంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి సూచీ నిఫ్టీ మరోవైపు 102 పాయింట్లు తగ్గి 22,929 కి పడిపోయింది. ఇదే సమయంలో వరుస సెషన్లలో స్టాక్ మార్కెట్లు కుదేలవడంతో.. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ లక్షల కోట్లు తగ్గింది. ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారన్న మాట. అయితే మార్కెట్లు పతనం అయినప్పటికీ.. కొన్నేళ్లుగా ఇన్వెస్టర్లకు ఊహించని రీతిలో అద్భుత స్థాయిలో రిటర్న్స్ ఇచ్చిన స్టాక్స్ దలాల్ స్ట్రీట్‌లో చాలానే ఉన్నాయి. ఇలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించే మనం ఇప్పుడు మాట్లాడుకుందాం. ఇదే తాన్లా ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్. ఇది హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. క్లౌడ్ కమ్యూనికేషన్స్ స్పేస్‌లో వాల్యూ యాడెడ్ సర్వీసుల్ని అందిస్తుంది.ప్రస్తుతం ఈ షేర్ ధర రూ. 525 లెవెల్స్‌లో ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 7.07 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 1086.45 కాగా.. కనిష్ట ధర రూ. 515.25 గా ఉంది. ఇది గత కొన్నేళ్లుగా మల్టీబ్యాగర్ రాబడుల్ని అందించింది. దీర్ఘకాలంలో ఓపికతో చూసిన వారికి కళ్లుచెదిరేలా రిటర్న్స్ అందాయని చెప్పొచ్చు. గత 11 ఏళ్ల వ్యవధిలో ఊహించని విధంగా ఏకంగా 13,340 శాతం రిటర్న్స్ అందాయి. ఈ సమయంలో స్టాక్ ధర రూ. 3.90 నుంచి రూ. 525 కు పెరిగింది. గత ఐదేళ్లలో చూస్తే 550 శాతం పెరిగిందీ స్టాక్. ఇలా లాంగ్ రన్‌లో అంటే 11 ఏళ్లలో లక్ష పెట్టుబడిని రూ. 1.34 కోట్లు చేసింది. ఐదేళ్లలో లక్ష పెట్టుబడి పై రూ. 6.50 లక్షలు చేసింది. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందించినప్పటికీ.. షార్ట్ టర్మ్‌లో మాత్రం నష్టాలు ఇస్తూ వచ్చింది. గత మూడేళ్లలో ఈ స్మాల్ క్యాప్ స్టాక్ 64 శాతం తగ్గింది. ఏడాదిలో కూడా 46 శాతం పతనమైంది. అయితే.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయి. అందుకే.. వీటిల్లో ఇన్వెస్ట్ చేసేముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచి లాభాలు అందుకునే అవకాశం ఉంటుంది.





## జియో గుడ్ న్యూస్..

### రూ. 189కే అన్‌లిమిటెడ్ కాల్స్, SMS విత్ డేటా!

గత కొద్ది రోజులుగా పలు టెలికాం సంస్థలు తమ టారిఫ్స్ సవరిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా గతేడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ మొబైల్ టారిఫ్స్ భారీగా పెంచేశాయి. ఈ క్రమంలోనే తర్వాత ట్రాయ్ ఆదేశాలకు అనుగుణంగా.. డేటా లేకుండా కాల్స్, ఎస్ఎంఎస్ కోసం ప్రత్యేకంగా తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్ తెచ్చింది. ఇప్పుడు జియో.. తమ టారిఫ్స్‌కు సంబంధించి మరికొన్ని సవరణలు చేసింది.

**జియో రీఛార్జ్ ప్లాన్స్**

దేశంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పుడు తమ మొబైల్ టారిఫ్స్‌కు సంబంధించి 4 కీలక సవరణలు చేసింది. ముందుగా గతంలో చవక రీఛార్జ్ ప్లాన్స్ తీసుకొచ్చిన తర్వాత.. అన్‌లిమిటెడ్ కాల్స్, ఎస్ఎంఎస్ అందిస్తూ లిమిటెడ్ డేటాతో చౌక ధరలకు అందించే ప్లాన్స్ ఎత్తేసింది. ఇందులో రూ. 189, రూ. 479 ప్లాన్స్ మంచి ఆదరణ పొందాయి. ఇక్కడ అపరిమిత కాల్స్, ఎస్ఎంఎస్ సహా.. పరిమిత డేటా కూడా వచ్చేది. రూ. 189 ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ కాల్స్ రోజుకు 100 SMS లతో పాటు మొత్తంగా 2GB డేటా వచ్చేది. ఇంకా రూ. 479 ప్లాన్‌లో పైఫీచర్లతో పాటు 6GB డేటా వచ్చేది. తక్కువ డేటా కావాలనుకునే వారికి.. పెద్దగా డేటా వద్దనుకునే వారికి ఇవి ఉపయోగకరంగా నిలిచాయి. అయితే ఆ తర్వాత.. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) డేటా లేకుండా ఫీచర్ ఫోన్స్ కోసం, డేటా అవసరం లేని వారి కోసం అసలు డేటా లేకుండా వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకు రావాలని ఆదేశించగా.. జియో, ఎయిర్‌టెల్ సహా పలు టెలికాం కంపెనీలు మళ్లీ ప్లాన్స్ మార్చేశాయి. అప్పుడు కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ సర్వీసులతోనే ప్రత్యేకంగా ప్లాన్స్ తెచ్చింది. ఇక్కడ డేటా ఏం లేదు. ఈ క్రమంలోనే రూ. 189, రూ. 479 ప్లాన్స్ తొలగించింది. ఇక్కడే పలువురు కస్టమర్లు తీవ్ర నిరాశకు లోనయ్యారు. అసలు లేకుండా ఉండటం కంటే కొంత డేటా ఉంటే.. చిన్న చిన్న అవసరాలకు వినియోగించుకోవచ్చనుకున్న వారికి కష్టమైంది. అయితే.. కస్టమర్ల డిమాండ్ దృష్ట్యా మళ్లీ రూ. 189 రీఛార్జ్ ప్లాన్ తీసుకొచ్చింది. ఇక్కడ అదే 28 రోజుల వ్యాలిడిటీతో, 300 SMS లు తెచ్చి.. మొత్తంగా 2GB డేటా అందిస్తోంది. ఇంకా జియో టీవీ, జియో సినిమా, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్స్ కూడా అందిస్తోంది. ఇక రూ. 189 ప్లాన్ తెచ్చినప్పటికీ.. రూ. 479 ప్లాన్ తీసుకురాలేదు.




ఇతర మార్పుల విషయానికి వస్తే రూ. 69, రూ. 139 డేటా ప్యాక్స్ వ్యాలిడిటీల్ని సవరించింది. ఈ యాడ్ ఆన్ ప్యాక్స్‌కు ప్రత్యేక వ్యాలిడిటీ ఉండేది కాదు. ఇక్కడ యూజర్ బేస్ ప్లాన్ వ్యాలిడిటీనే ఉండేది. యాక్టివ్ రీఛార్జ్ ఉన్నంత కాలం ఇవి అమల్లో ఉండేవి. ఇప్పుడు వీటి వ్యవధిని కేవలం వారం రోజులకు తగ్గించేశాయి. రూ. 69 అనేది 6GB డేటా, రూ. 139 తో 12 GB డేటా వచ్చేది. ఇదే సమయంలో రూ. 448 ప్రీపెయిడ్ ప్లాన్‌ను రూ. 445కు తగ్గించింది. ఇక్కడ 28 రోజుల వ్యవధికి రోజుకు 2GB డేటా వస్తుంది. వీటికి అదనంగా ఇక్కడ జీ5, జియో సినిమా ప్రీమియం, సోనీ లివ్ వంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ కూడా వస్తుంది.

## ట్రంప్ దెబ్బకు దిగిచ్చిన బంగారం ధరలు

### ఒక్కరోజులోనే ఇంత మార్పా?

పసిడి ప్రియులకు అదిరిపోయే శుభవార్త. ఇటీవల భారీగా పెరిగిన బంగారం ధరల్లో ఒక్కసారిగా భారీ మార్పు కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్లో సడెన్‌గా భారీ స్థాయిలో గోల్డ్ రేట్లు దిగిరావడం విశేషం. అమెరికాలో జనవరిలో ద్రవ్యోల్బణం మరోసారి భారీగా పెరగడం.. రిటైల్ సేల్స్ కూడా పడిపోవడం.. వెరసి యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు లేకపోవడం నేపథ్యంలో బంగారం ధరలు సడెన్‌గా భారీగా దిగొచ్చాయి. ఈ కారణాల నేపథ్యంలో ఇదివరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడైన, కఠిన నిర్ణయాలతో.. ఇప్పటికే ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్లో బంగారం ట్రేడవుతుండగా.. లాభాల్ని సొమ్ముచేసుకునేందుకు ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్ చేసుకున్నారు. అంటే ఇలా ఒక్కసారిగా పసిడి ధరలు దిగొచ్చేందుకు ప్రాఫిట్ బుకింగ్.. ప్రధాన కారణంగా నిలిచిందని ఇన్వెస్టర్లు చెబుతున్నారు. ముందటి రోజు అంటే శుక్రవారం రోజు ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు (31.10 గ్రాములు) ఏకంగా 2940 డాలర్లపైన ఉండగా.. ఇప్పుడు అది పెద్ద మొత్తంలో దిగొచ్చింది. ఇప్పుడు స్పాట్ గోల్డ్ ధర 2882.90 డాలర్లకు దిగొచ్చింది. అంటే చూడండి రోజు వ్యవధిలోనే ఇది దాదాపు 60 డాలర్ల వరకు పడిపోవడం గమనార్హం. స్పాట్ సిల్వర్ ధర కూడా 33.40 డాలర్ల నుంచి 32.17 డాలర్లకు దిగొచ్చింది. ఇదే సమయంలో ఆర్బీఐ జోక్యం కారణంగా రూపాయి విలువ కూడా క్రమంగా పుంజుకుంటూ వస్తోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.76 వద్ద కొనసాగుతోంది.ఇదే సమయంలో మల్టీ కమొడిటీ ఎక్స్చేంజిలో (ఎంసీఎక్స్) బంగారం ధరలు తీవ్ర ఒడుదొడుకులకు లోనై ఆఖర్లో భారీగా దిగొచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఎంసీఎక్స్ గోల్డ్ రేటు రూ. 86 వేల మార్కుకు చేరి.. చివరకు అది రూ. 84,687 వద్ద క్లోజ్ అయింది. డాలర్ ఇండెక్స్ కూడా తగ్గింది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయన్న సంగతి తెలిసిందే. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గుతుంది. ఇదే సమయంలో దేశీయంగా గోల్డ్ రేట్లు కూడా మరుసటి రోజు భారీగా తగ్గనున్నాయి. ఇంకా బంగారం ధరలు తగ్గేందుకు.. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ కీలక వ్యాఖ్యలు చేయడం కూడా ఒక ప్రధాన కారణం. అంటే.. ట్రంప్ టారిఫ్స్ నేపథ్యంలో ఆయన స్పందించారు. అన్ని పరిస్థితులకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన పావెల్.. వడ్డీ రేట్లను తగ్గించేందుకు తొందరేమీ లేదని అన్నారు. అంటే ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించకపోతే.. అప్పుడు బంగారం ధరలు దిగొచ్చే అవకాశం ఉంటుందన్నమాట. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించిన సమయంలోనే బంగారం ధరలు పెరుగుతుంటాయి. ఇప్పుడా అవకాశం లేదు. ఇంకా యూఎస్‌లో ద్రవ్యోల్బణం పెరగ్గా.. దీనికి మరింత బలం చేకూరినట్లయింది. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు కూడా వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉండవు. ఇప్పుడు రిటైల్ సేల్స్ కూడా పడిపోయాయి. ఈ నేపథ్యంలోనే బంగారం ధరలు తగ్గేందుకు ఇంకా ఎక్కువగా అవకాశాలు ఉన్నట్లు ప్రముఖ నిపుణులు వెల్లడిస్తున్నారు.



# ప్రధాని కులం గురించి మాట్లాడే స్థాయి రేవంత్ రెడ్డికి ఎక్కడిది

- కేసీఆర్‌కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది
- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్లో ఉన్నాడ
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- మీడియా సమావేశంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



**కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రధాని మోదీ సామాజికవర్గం గురించి మాట్లాడే స్థాయి లేదని, రేవంత్ రెడ్డికి మతి తప్పిందని అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నామని విర్రవీగి ఇష్టం వచ్చినట్టు మాట్లాడినోళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. శనివారం రోజున కరీంనగర్ లోని శుభ మంగళ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ లో అవాకులు, చావకులుపేలుతున్నాడన్నారు. కాంగ్రెస్ సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , అందుకే ప్రజల దృష్టిలో మరల్చడానికి రేవంత్ రెడ్డి ఇలాంటి చిల్లర కామెంట్స్ చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి కి ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడడానికి సిగ్గు అనిపిస్తలేదా. మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఓ బోగస్ ప్రక్రియ అన్నారు. హిందూ ముస్లిం , బీసీ ముస్లిం అని ప్రపంచంలో ఎక్కడైనా ఉందా..? ఈ సర్వే దేశానికి రోల్ మోడలా.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే లెక్కలు బోగస్ అని తేలడంతోనే మళ్లీ సర్వే కు అవకాశం ఇచ్చారన్నారు. కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వానిక చిత్తశుద్ధి లేదన్నారు .ఉంటే.. తెలంగాణలో రెండోసారి కులగనన ఎందుకు.,ముందు దీనికి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, బీసీల పట్ల మీరు చేస్తున్న ద్రోహానికి ప్రస్తుతం బీసీలు కూడా కాంగ్రెస్ వైపు లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలనే కసి ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని , లేకపోతే మొన్న కెసిఆర్ నిన్న కేజ్రీవాల్ కు పట్టిన గతే నీకు పడుతుందనీ ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి రావడంలేదని , రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుంటే , ప్రజలను మోసం చేసి పబ్బం గడుపు కోవాలనే కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు , టీచర్స్ తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , మాజీ మేయర్ లు డి శంకర్, సునీల్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ స్వరూపం గోమతి చక్రాలతో శ్రీవారి దర్శనం



**అల్వాల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) :** అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం లోని మూలవిరాట్ స్వామివారికి శనివారం లక్ష్మీస్వరూపం గోమతి చక్రాల తో అలంకరించుకొని భక్తులు దర్శనాన్ని అనుగ్రహించారు. శ్రీవారికి అలంకారమంటే ఎంతో ప్రీతి అలాంటి శ్రీవారే ఆశ్చర్యపోయే తీరుగా శ్రీనివాసుని అలంకరిస్తున్న అలంకార బ్రహ్మ, ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణ చార్యులు ని భక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు మాట్లాడుతూ గోమతి చక్రం అంటే సాక్షాత్తు లక్ష్మీస్వరూపం.అలాంటిది ఇన్ని వేల లక్ష్మీ స్వరూపాలతో స్వామివారిని చూస్తుంటే లక్ష్మీకాంతుడు చిరు మందాసంతో ఆశీర్వదిస్తున్నట్టుగా శ్రీవారు అనుగ్రహిస్తున్నారని భక్తులు తెలిపారని అన్నారు. ఉపాలయంలో వేంచేసి ఉన్న సంఘటన విమోచన ఆంజనేయ స్వామివారికి సాయంత్రం వడమాల సేవ, ఆకు, సింధూర పూజ లు నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ బి రవీందర్ రెడ్డి, అర్చకులు కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీ తోరణాల సంజీవ్ కుమార్ ,శ్రీమతిచంద్రకళ, శ్రీ ఉడుత బాలమురళీకృష్ణ, శ్రీమతి రజిని ,శ్రీవారి సేవ భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# త్రిబుల్‌ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ కవిత



**చౌటుప్పల్, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** త్రిబుల్ ఆర్ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జరిగే బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి పర్యాటకు వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా కవిత విలేకరులతో మాట్లాడుతూ,ఈ ప్రాంత త్రిబుల్ ఆర్ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారంలోకి రాకముందు రేవంత్‌రెడ్డి త్రిబుల్ ఆర్ సమస్యనే లేకుండా చేస్తామని చెప్పి నేడు వారి సమస్యలు పట్టిచుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే అనేక ఆందోళనలు నిర్వహించిన త్రిబుల్ ఆర్ బాధితులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇక్కడి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు ప్రజల తరఫున పోరాటాలు చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కోసం పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాకారం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 15(నినాదం న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ కల సాకారం అయిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొనారు. కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం నస్పూర్ లోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాతి పిత, పది సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ను ముక్కోటి దేవుళ్ళ ఆశీర్వాదంతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు నస్పూర్ మండల పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, సెక్రెటరీ మెరుగు పవన్ గారు,మహిళా నాయకురాలు అత్తి సరోజ,మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి కుర్మిళ్ళ అన్నపూర్ణ,మరియు నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,ఎర్రం తిరుపతి,మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,యవ నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది...




## మార్నింగ్ వాక్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం

- విద్యా సంస్థల అధినేతగా ఎంతో మందిని విద్యావంతులుగా ఉద్యోగులుగా తీర్చిదిద్దాను
- ప్రజాసేవకు చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చా
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిని నమ్మి మోసపోవద్దు- నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి15 (నినాదం న్యూస్) :** ఓటమి భయంతోనే కొందరు కుల రాజకీయాలతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విమర్శించారు. విద్యాసంస్థల అధినేతగా ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దానని ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి కరీంనగర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్ తో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా తాను సేవ చేస్తున్నానని తెలిపారు. సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుష్ప్రచారం చేసే వాళ్ళు ప్రజలకు ఏం సేవ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క పేద విద్యార్థిని చదివించారా నిరుద్యోగికి ఒక్కరికైనా ఉద్యోగం కల్పించారా అని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే కుల రాజకీయాలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని పట్టభద్రులను కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీ గా ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో వాకర్ అసోసియేషన్ సభ్యులు రమణ రెడ్డి,, అర్బన్ బ్యాంక్ చైర్మన్ విలాస్ రెడ్డి, మైనారిటీ చైర్మన్ తాజోద్దీన్, కాంగ్రెస్ నాయకులు, రజిత రెడ్డి, ఆడెపు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి వెళ్లిన తండేల్



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసింది మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాను గీత ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇక ఈ మూవీలో డీ గ్లామర్ లుక్ లో చైతూ, సాయి పల్లవి కనిపించారు. చాలా సన్నివేశాల్ని ఎండలో, వానలో, సముద్రంలో 30 రోజులపాటు రాత్రింబవళ్లు కష్టపడి ఈ చిత్రం షూటింగ్ చేశారట. అందుకే సినిమాలో సముద్రం సన్నివేశాలు చాలా అద్భుతంగా వచ్చాయని ఇండస్ట్రీ వర్గాలతోపాటు సినిమా చూసిన ప్రేక్షకులు చెప్తున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. దాదాపు రూ.90 కోట్లతో ఈ సినిమా రూపొందించినట్లు టాక్. అయితే ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో సినిమా దూసుకెళ్తోంది. ఈ వారం వీకెంట్ పూర్తయ్యేనాటికి తండేల్ మూవీ రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరుకుంటుందని సమాచారం.

# పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్



'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్‌లోని మనాలిలో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనం తో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్‌కు శ్రీకారం చుట్టారు.

# వరుస హిట్స్ దూసుకుపోతున్న సాయిపల్లవి



సెన్సేషనల్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న బ్యూటీ సాయి పల్లవి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ వరుసగాహిట్స్ అందుకుంటుంది. రీసెంట్ గా అమరన్, తండేల్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివకార్తికేయన్, సాయి పల్లవిగా జంటగా నటించిన అమరన్ సినిమా తమిళ్ లో తెరకెక్కినా కూడా తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక నాగ చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా సంచలన విజయం సాధించింది. ఈ సినిమా ఏకంగా 100కోట్లకు పైగా వసూల్ చేసి ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతుంది. సాయి పల్లవికి ఇండస్ట్రీలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఎక్కడా స్కిన్ షో చేయకుండా అద్భుతంగా నటించి మెప్పిస్తుంది. సాయి పల్లవి నటి మాత్రమే కాదు అద్భుతమైన డాన్సర్ కూడా.. సినిమాల్లోకి రాక ముందు సాయి పల్లవి పలు టీవీ షోల్లో డాన్స్ చేసింది. తెలుగులో డాన్స్ షో ఢీలోనూ పాల్గొంది సాయి పల్లవి. ఇక సినిమాల్లో సాయి పల్లవి తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే సాయి పల్లవి ఓ సాంగ్స్ కు స్వయంగా కొరియోగ్రాఫ్ చేసుకున్న విషయం తెలుసా.? సాయి పల్లవి కొరియోగ్రఫీ చేసుకున్న సాంగ్స్ ఏవో తెలుసా.? సాయి పల్లవి ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఓ సీన్ లో హీరోకు అతని ఫ్రెండ్స్ కు సాయి పల్లవి డాన్స్ నేర్పించే సన్నివేశం ఉంటుంది. ఆ సాంగ్ కు సాయి పల్లవి స్వయంగా కొరియోగ్రాఫ్ చేసిందట. అంతే కాదు తెలుగులోనూ సాయి పల్లవి కొన్ని సాంగ్స్ లో స్టెప్స్ ను కొరియోగ్రాఫ్ చేసుకుందట. లవ్ స్టోరీ మూవీలో సారంగ దరియా పాటలో సాయి పల్లవి కొన్ని స్టెప్స్ కంపోజ్ చేసుకుందట. అలాగే నానితో నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో ప్రణవాలయ పాటకి కూడా సాయిపల్లవినే కంపోజ్ చేసిందని టాక్. ప్రస్తుతం సాయి పల్లవి హిందీలో రామాయణం సినిమాలో నటిస్తుంది. అలాగే శింబు సినిమాలోనూ సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందట.

# రష్మికపై కన్నడిల మండిపాటు

## సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటీ సమస్య?





పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు.


# ఫస్ట్ సినిమాలో నటించిన హీరోనే పెళ్లి చేసుకున్న హీరోయిన్

తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయింది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. అందం, అమాయకత్వం.. అంతకు మించిన అల్లరితనంతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన ఫస్ట్ మూవీ హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ మరెవరో కాదు.. జెనీలియా. 1987 ఆగస్ట్ 5న ముంబైలో జన్మించిన ఈ అమ్మడు తుఝే మేరీ కసమ్ (నువ్వే కావాలి రీమేక్) సినిమాతో కథానాయికగా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో బీటౌన్ స్టార్ రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరిద్దరు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సిద్ధార్థ్ నటించిన బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. సిద్ధార్థ్ హీరోగా నటించిన బొమ్మరిల్లు సినిమాతో జెనీలియా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇందులో తన అద్భుతమైన నటనతో మెప్పించింది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుంది.



# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్

టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు



అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీ తంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుం దన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంక రమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741